ఐక్య ఉపాధ్యాయ

THE LARGEST CIRCULATED
TELUGU EDUCATIONAL MONTHLY



చదువుల చదరంగంలో - సరైన గమ్యంలేని
భావిభారతపౌరుడు - బాధాసర్వద్రష్టుడు

జూన్ 1990
వెల : రు. 2-50

సంపుటి : 16
సంచిక : 6

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
అధికారపత్రిక



ఏలూరు మండల కార్యాలయంవద్ద కూలిన 100సం॥రాల వృక్షం

అమలాపురంను ముంచిన కుమ్మరి మురుగు కాల్వ

మంగళగిరిలో గోడకూలి మరణించిన తల్లి బిడ్డలు

విజయవాడలో మునిగిన పూరిపాకలు

కాకినాడలో ఎస్.సి. హాస్టల్ నీటమునిగిన దృశ్యం

మాటాడితే మునిగిపోయే తణుకు పరిసరాలు



విజయవాడ పాయికాపురం స్థితి



గుంటూరు, వెల్లటూరుల్లో కూలినచెట్లు

IUV01A280

Grams: "UTIYEF' Phone : V Z A. 63606 Phone : H Y D. 66840

IKYA UPADHYAYA

Yearly Subscription 25-00
Single copy 2-50

Ikya Upadhyaya
Palapartivari Street
Vijayawada - 520 002

ఐక్య ఉపాధ్యాయ

సంపాదక వర్గం :

అప్పారి వెంకటస్వామి
(ప్రధాన సంపాదకుడు)
కొమ్మారెడ్డి కేశవరెడ్డి
దామూరి రామిరెడ్డి
మోతుకూరి నరహరి
యం. ఎ. కె. దత్తు

సంపుటి 16 1990 జూన్ సంచిక - 6

విద్యారంగంలో ప్రమాదకర ధోరణులు

విద్యా సంవత్సరం ప్రారంభమయింది. విద్యార్థుల పరుగు పందెం మొదలయింది. తలిదండ్రులు గుండె బరువుతో అతలాకుతలమవుతున్నారు. ఉపాధ్యాయులు ఆందోళనతో గమనిస్తున్నారు.

దేశంలో నిరుద్యోగం ప్రబలింది. అన్నిటికి ప్రవేశ పరీక్షలు అవతరించాయి. మెరిట్‌తో పాసయితే తప్ప ఎందుకు పనికిరారనే స్థితి ఏర్పడింది. చదువులలో విపరీతమయిన పోటీ పెరిగిపోయింది.

సంపాదకీయం

ప్రజల ఆలోచన విధానంలో మార్పు వచ్చింది. కాన్వెంటులు, రెసిడెన్షియల్ స్కూళ్ళపై మోజు పెరిగింది. ఇంగ్లీషు మీడియంపై వ్యామోహం ప్రబలింది. స్వతంత్ర భారతంలో స్వంత రాష్ట్రం సాధించుకున్న తర్వాత నెలకొన్న పరిస్థితులు యివి.

విజ్ఞానానికి సులువైనది, విద్యా సముపార్జనకు అనువైనది, పోరాడి సాధించుకున్నది అయిన తెలుగు మీడియం మన అజ్ఞానం కారణంగా, ప్రమాదకరమైన పరిస్థితులలో పడిపోయింది.

ప్రజలు వేలకొలది వేలు డొనేషన్లు కట్టి, శిక్షణ పొందని టీచర్లతో, సక్రమ విధానంగా చదువులు నేర్పని, శాస్త్రీయ పద్ధతిలో బోధన లేక, బట్టీలు పట్టించడం, అదేపనిగా రుద్దించడం చేసే కాన్వెంటులు, ప్రయివేటు రెసిడెన్షియల్ స్కూళ్ళు, కాలేజీలలో చేర్పించే దానికి వేలం వెర్రిగా పరుగులు తీస్తున్నారు.

పసితనంలో కాన్వెంటులలో వేస్తే పిల్లవాని మెదడు వికసించకుండా పోతుందని, పరీక్షలు ప్యాసుకావచ్చు కాని ఆ తర్వాతఫలితం శూన్యమని మేధావులు చెపుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు.

ప్రభుత్వ, పంచాయతీరాజ్, మున్సిపల్ పాఠశాలలలో ఉపాధ్యాయులు సరిగా చదువు చెప్పరని, ఉపాధ్యాయులు తమ పిల్లలనే కాన్వెంటులకు పంపుతూంటే వారు చదువు చెప్పే పాఠశాలలలో చదువు రాదనే కదా అని, ఇక మనం మాత్రం అక్కడకు పిల్లలను ఎందుకు పంపాలని, ప్రజలు చెప్పుకోవడం పరిపాటి అయిపోయింది.

ఒకవేళ మనలో కొందరు అలాంటివారు వున్నా, సరిచేయవలసి వున్నది. విద్యారంగానికి దాపురించనున్న విపరీత పరిణామాలు గమనించి, చక్కదిద్దవలసి వున్నది.

అనేక పోరాటాల ఫలితంగా ఉపాధ్యాయులు ఉన్నత వేతనాలు, వృత్తి భద్రత సెలవు, పెన్షన్ మొదలగు సౌకర్యాలు సంపాదించుకున్నారు. పాఠశాలలు ప్రభుత్వ పంచాయతీ రాజ్, మున్సిపల్ ద్వారా నిర్వహించుకుంటూ, ఎయిడెడ్ పాఠశాలలు కూడా స్వాధీనం చేసుకొని, అన్నిటిని ఒక గొడుగు క్రిందికి తేవాలని కోరుకొంటున్నారు.

నేటి పరిస్థితులు ఇలాగే కొనసాగితే మనం చదువు చెప్పే పాఠశాలలు కళాశాలలలో చేరే విద్యార్థులు తగ్గిపోతారు. హైదరాబాద్ నగరంలోవలె రిట్రెంచ్‌మెంటు ప్రారంభమవుతుంది.

ఉన్న పోస్టులు పోతాయి, ఉద్యోగాలు ఊడిపోతాయి. క్రొత్తవారికి అవకాశాలు శూన్యమవుతాయి. అమెరికా విద్యా విధానం ప్రారంభమవుతుంది. అరకొర జీతాలతో, ఏ సౌకర్యాలు లేక, శక్తి ఉడిగిపోగానే బయటికి నెట్టివేయబడే పరిస్థితులు ఏర్పడతాయి. ప్రజలు విపరీతంగా దోపిడికి గురౌతారు.

ఈ పరిస్థితులు ప్రజలు, ఉపాధ్యాయులు విద్యార్థులు గమనించాలి రానున్న ప్రమాదాలు గుర్తించాలి, సరిచేసే దానికి ప్రయత్నించాలని హెచ్చరిస్తున్నాం.

ఇప్పటికయినా ప్రభుత్వం, తన వినాశకర విద్యా విధానాల ద్వారా, దేశానికి దాపురించిన దురవస్థలు గమనించాలి. శాస్త్రీయ విద్యా విధానం రూపొందించి అమలు జరుపాలి. అన్ని పాఠశాలలు స్వాధీనం చేసుకొని చట్టబద్ధమైన విద్యాబోర్డులకు అప్పగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

వార్తాహారం

ప్రాథమికోపాధ్యాయులకు ఓటింగుహక్కు గురించి రాజ్యసభలోని 17 మంది వివిధపార్టీ నాయకుల విజ్ఞప్తి

రాష్ట్రాలలో గల లెజిస్లేటివ్ కౌన్సిల్సులో గల ఉపాధ్యాయ ప్రతినిధులను ఎన్నుకొనుటకు రాజ్యాంగంలోని 171, సి, (3) ప్రకారం సెకండరీ పాఠశాలల స్థాయికి తగినవారు మాత్రమే ఓటుహక్కు కలిగివున్నారు. అంటే విద్యారంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులలో 60 శాతం మందిగా గల ప్రాథమికోపాధ్యాయులకు ఓటింగు హక్కు లేకుండా నిషేధించబడ్డారు.

ఇది ప్రాథమికోపాధ్యాయులకు జరుగుతున్న తీరని అన్యాయంగా మేము పరిగణిస్తున్నామని, ప్రస్తుత లెజిస్లేటివ్ కౌన్సిలు బిల్లు ప్రవేశపెడుతున్న సందర్భంలోనే రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమికోపాధ్యాయులకు ఓటింగు హక్కు కల్పించాలని శ్రీ మోటూరి హనుమంతరావుగారి ద్వారా దేశ ప్రధానికి, న్యాయ శాఖమంత్రికి రాజ్యసభలోని 17 మంది వివిధ పార్టీ నాయకులు సమర్పించిన పిటిషనులో తెలియజేశారు.

సదరు పిటిషనుపై రాజ్యసభలోని వివిధ పార్టీలకు చెందిన ఈ క్రింది వారు సంతకములు చేశారు.

సి పి ఐ. (యం)కు చెందిన శ్రీ సమర్ ముఖర్జీ (లీడరు) శ్రీ దిపేన్ ఘోష్ (డిప్యూటీ లీడరు) శ్రీ బాలానందన్, కుంజచన్ శ్రీ యు. ఎ. బేబి, శ్రీ సుకుమలసేన్, శ్రీ మోటూరు హనుమంతరావు (సభ్యులు)

కాంగ్రెస్ (ఐ) పార్టీకి చెందిన శ్రీ శివశంకర్ (రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు) హెచ్. హనుమంతరావు ప్రొఫెసర్ టాకూర్ (సభ్యులు) జనతాదళ్‌కు చెందిన శ్రీ వీరేంద్రవర్మ (ప్రస్తుత పంజాబ్ గవర్నర్) డా॥ బాపూకల్‌దాతే సి.పి ఐ.కి చెందిన శ్రీచతురానన్ మిశ్రా, శ్రీ బలరామన్, బి జె.పి.కి చెందిన శ్రీమాథుర్ టి డి పి.కి చెందిన డా॥ విజయమోహన్‌రెడ్డి,(డిప్యూటీ లీడరు) డా॥ వై శివాజీ. మొత్తం 17 మంది సంతకాలు చేసిరి.

ఉపాధ్యాయుల జీతాల గ్రాంటు విడుదల

ఎయిడెడ్ ప్రయిమరి ఉపాధ్యాయులకు జీతముల నిమిత్తం ఆర్. పి. నెం. ఎ పి 90_91 తేదీ: 4_5_90న రు 26,07 06, 600/-లు, ఎయిడెడ్ సెకండరీ వారికి ఆర్ పి నెం 38 ఎ పి 90_91, తేదీ 7_5_90న రు. 39,01,62, 950/-లు.

మున్సిపల్ ప్రయిమరి వారికి ఆర్ పి నెం 5 ఎ పి 90_91 తేదీ 5_5_90 రు. 22,07,54, 700/-లు, మున్సిపల్ సెకండరీ వారికి ఆర్ పి నెం 42 ఎ పి 90_91 తేదీ 5_5_90 రు. 11,85, 36, 550/-లు.

జిల్లా ప్రజాపరిషత్ వారికి ఆర్ పి నెం 43 ఎ పి 90_91 తేదీ: 7_5_90న రు. 138,42,12, 500/-లు, మండల ప్రజాపరిషత్ వారికి ఆర్ పి నెం 6 ఎ పి 90_91 తేదీ: 7_5_90న రు. 242, 11,38,400/-లు, మండలాలలో అదనపు పోస్టులకు ఆర్ పి నెం ఎ పి 90_91 రు. 4,03, 03 000/-లు, సంస్కృత ఉపాధ్యాయుల జీతాల నిమిత్తం ఆర్ పి నెం 52 ఎ పి తేదీ 24_5.90 ప్రకారం రు. 2,16,73,800/-లు, పాఠశాలల విద్యా డైరెక్టర్ గారు గ్రాంటు విడుదల చేశారు.

జి ఓ ఆర్.టి. నెం 2891 తేదీ 1_6_90 ప్రకారం ఆపరేషన్ బ్లాక్‌బోర్డు పోస్టులలో పనిచేయుచున్న 2 బ్యాచీల ఉపాధ్యాయులకు 11, 282 మంది పోస్టులు కంటిన్యూ ఉత్తర్వులు యిస్తూ జీతాల గ్రాంటు రూ 20,08,00,000/-లు విడుదల చేశారు.

సదరు గ్రాంటు ఏప్రిలు 90 నుండి ఫిబ్రవరి 91 వరకు ఉపాధ్యాయుల జీతములు చెల్లించుటకు ఖర్చుచేయవలసివున్నది

స్పెషల్ క్యాంపెన్‌యిలో 10కి మించి చేర్పించినవారు

సర్వశ్రీ యం కోటయ్య ప్రకాశం 42, యస్ కె మదార్ వలి ప్రకాశం 40, కె వి రమణారెడ్డి నెల్లూరు 38, పి జె ప్రభాకరరావు నెల్లూరు 36, పి కృష్ణంరాజు తూ.గో 32, పి నాగేశ్వరరావు నెల్లూరు 32, ఆర్ వీరాస్వామి తూ. గో 23, టి కృష్ణయ్య కర్నూలు 38, యం నారాయణ నల్గొండ 20, పి హెచ్ సుభాష్ చంద్రబోసు ప. గో 18, ఎమ్ మురళీధరరావు ని. నగర్ 18, జి ఎస్ ప్రసాదరావు ప.గో 16, ఎమ్ కాంతారావు ని. నగర్ 13, జె మల్లిఖార్జునరావు ని. నగర్ 12, కె కటుంబరావు అదిలాబాద్ 11, కె రఘుపతిరెడ్డి యం. నగర్ 15, టి నారాయణరెడ్డి నల్గొండ 10, వి మోహన్ ఖమ్మం 20, బి రఘువీర్ నల్గొండ 10, పి హెచ్ సూర్యప్రకాశరావు తూ. గో 28, కె తాతారావు తూ. గో 26, జి బుచ్చిరెడ్డి ఎమ్. నగర్ 38, పి చంద్రశేఖర్ నెల్లూరు 18, జి అబ్రహాంబాబు తూ గో 18, యస్ వి ప్రసాద్ తూ. గో 17, జి చిట్టిబాబు తూ. గో 10, యం నారాయణరావు నల్గొండ 35, ఏ నాగేశ్వరరావు ఖమ్మం 20, కె రామదాసు యం. నగర్ 24, యం లక్ష్మయ్య యం.నగర్ 13, వై రామలింగయ్య అనంతపురం 24, పి సూర్యనారాయణ ప్రకాశం 12, కె సుందరయ్య ప్రకాశం 14, పి శ్రీమన్నారాయణ ప్రకాశం 12, బి కె డి వి కాంతారావు కృష్ణా 11, కె సుబ్బారావు కృష్ణా 16, వి వరసింహం తూ గో 40, యస్ రామకృష్ణంరాజు తూ గో 21, పి శివరామ కృష్ణమూర్తి తూ గో 20, కె లక్ష్మీకుమార్ తూ గో 14, జి అంజనేయులు తూ గో 41, డి త్రిమూర్తులు తూ గో 20, ఎ లక్ష్మీనారాయణ ప గో 48, బి యస్ ప్రకాశరావు ప గో 44, డి రామారావు ప గో 16, జి ప్రశాంత్ ప గో 11, బి లక్ష్మీవరసయ్య ఖమ్మం 19.

కథలు-గేయాలు

సమాన హక్కులు

— ఫెడర్ సోలోగబ్

ఒక పెద్ద చేప చిన్న చేపను తరుముకు వెళ్ళి మింగ బోయింది.

"ఇది అన్యాయం సుమా! నాకూ నాలుగు కాలాలపాటు బ్రతకాలని వుంది. అన్ని చేపలకూ సమాన హక్కులు లేవా!" అని చిన్నచేప గోలపెట్టింది.

"ఏమిటి ఈ గొడవ! మనకు సమాన హక్కులు వున్నాయో లేవో నీతోనా చర్చించ వలసింది? ఒక్కటే ప్రశ్న. నేను నిన్ను మింగనా? నీవు నన్ను మింగుతావా? నన్ను మింగ దలచుకొంటే భయం ఏమీవద్దు. నేను కదలను మెదలను. నిస్సంకోచంగా మింగివేయ్" అని పెద్దచేప అంది.

చిన్నచేప కూడినంతగా నోరు తెరచి పెద్ద చేపను మింగాలని ప్రయత్నం చేసింది. కాని లాభం లేదని గ్రహించి, "నీవే నెగ్గావు. నన్ను మింగివెయ్యి" అని నిట్టూర్చింది.

పురిటి నొప్పులు

— జి. గౌరారాణి, కొండమల్లేపల్లి
నల్గొండ జిల్లా

చేయి బిగిసి, పిడికిలై
పెదవి బిగిసి, దృఢతపై
కళ్ళు నిల్చి, కాగడాలై
అడుగు నిల్చి పిడుగు జడియై
కొత్తతరం ప్రసవానికై
పురిటి నొప్పులు పడుతోంది పుడమితల్లి!

కవిత అంటే....!

— "రమ్యతేజ"

కవిత అంటే పదాల పొందిక కాదు
కావ్యం అంటే కవితల సంపుటికాదు
వ్రాయటం అంటే అక్షరాలు చిలకటం కాదు.
వ్రాసేవారికి తెలియాలి ప్రజల జీవనాడి
అపుడే వస్తుంది భావాలకు వేడి
భవితవ్యాన్ని నిర్దేశించేదే కవిత!
చైతన్యం దారులు తీర్చేదే కవిత!!

విజ్ఞానం! వివేకం!! వినయం!!!

రాష్ట్ర వ్యాప్తంగా కీర్తిగాంచిన గుంటూరు అధ్యాపకుల
అండదండలతో స్థాపితమైన సంస్థ

త్రివేణి రెసిడెన్షియల్ కాలేజి

విశ్వరూపటాకీస్ ఎదుట, కొత్తగూడెం, ఖమ్మంజిల్లా

ఇంటర్ : M. P, Bi, P. (తెలుగు & ఇంగ్లీషు మీడియం)

- ★ సంవత్సర ప్రారంభం నుండి EAMCET దృష్టితో శిక్షణ.
- ★ బాలబాలికలకు ప్రత్యేక పర్యవేక్షణలో వేర్వేరు హాస్టలు వసతులు కలవు.
- ★ పుష్టికరమైన ఆహారం, అధ్యాపకులచే విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ మా ప్రత్యేకత.

గుసగుసలు

అవినీతి పరుడు రాజోలు MEO

పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపిస్తుందట, తప్పతాగినవాడికి తాను స్థిరంగా వున్నట్లు లోకమంతా తిరుగు తిరుగుతున్నట్లు వుంటుందట, దుర్మార్గుడికి లోకమంతా దుర్మార్గం గానే తోస్తుందట. అలావుంది రాజోలు మండల విద్యాశాఖాధికారి యస్. ఐ. రాజు తలతిక్క ధోరణి.

శ్రీ యస్. ఐ. రాజు రాజోలు మండలానికి వచ్చి సంవత్సరంన్నర కావస్తుంది. వచ్చిన కొలది కాలానికే వీరు "సర్వగుణాభిరాముడు"గా అందరిచే గుర్తింపు పొందారు.

ఏలేశ్వరంలో ఈయన చరిత్ర అక్రమాలకు ఆలయం. నిలువుదోపిడికి నిలయం. అక్కడ అందరిచే అవమానింపబడి ఇక్కడికి వచ్చినా ఈయన ప్రవర్తనలో ఏ విధమైన మార్పులేదు సరికదా రోజు రోజుకూ ఈయన ఆగడాలు శ్రుతిమించి రాగాన పడుతున్నాయి. ఈయన ఉదయం లేచింది మొదలు ఈ రోజు "ఎవరి నెత్తిన చేయిపెట్టాలా" అన్న తలంపుతప్ప పాఠశాలల పర్యవేక్షణలోకాని, సమస్యల పరిష్కారంలోకాని తన కర్తవ్యాన్ని విస్మరించి మతిమాలి, మితిమీరి వ్యవహరిస్తున్నారు.

మహిళలంటే ఈయనకు బహుచులకన. మహిళా ఉపాధ్యాయినులపట్ల అసభ్యకర పదప్రయోగం చేసి, ఆనందించే శాడిస్టు వారిని మానసిక హింసకు గురిచేయటం ఈయనకు హాబీ. మహిళాఉపాధ్యాయినులున్న పాఠశాలలనే తరచుగా తనిఖీచేయటం గమనించదగిన విషయం.

ది20-4-90తేదీన ఉదయం గం11-30ని॥లకు ఈ అధికారి మైకంలో ఒక పాఠశాలను దర్శించి, ఉపాధ్యాయులు రికార్డు పనిలో నిమగ్నమైయుండగా వీరు ప్రవర్తించిన తీరు, ఉపయోగించిన పదజాలం నాగరిక సమాజానికే తలవంపులు తెచ్చిపెట్టేదిగా వుంది. ఇది ప్రత్యక్షంగా చూసిన గ్రామస్తులు ఈ అధికారి ప్రవర్తనకు ఆశ్చర్యపడ్డారు.

కొందరిని దళారులుగా చేసుకొని "పనికి ప్రతిఫలం" అనే నినాదంతో దండిగా వసూలు చేయిస్తున్నారు. సెలవుల శాంక్షనుకు, రీపోస్టింగులకు, రిలీవింగు ఆర్డర్లకు, ఎటస్టేషనులకు, ప్రాంతీయ సర్టిఫికెట్ల జారీకి కేటగిరి రేట్లు నిర్ణయించి మామూళ్ళు గుంజుతున్నారు.

నిత్యం క్లబ్బులకు, పార్టీలకు అలవాటుపడిన వీరు అర్థరాత్రి వరకు బయట కాలక్షేపంచేసి, తప్పతాగిన మైకంలో ఏ వీధిలో అడుగుపెడుతున్నారో తెలియకపోతే ఎవరో ఒకరు మోసుకువచ్చి ఇంటివద్ద పడవేయాలి.

ప్రభుత్వం ఒక వంక అవినీతిని నిర్మూలించాలని, లంచగొండులను ఏరివేయాలనే సంకల్పముతో ఉన్న తరుణంలో శ్రీ యస్. ఐ రాజులాంటి "మేకవన్నె పులి"ని రాజోలు మండలం నుండి తక్షణం బదిలీచేసి, బహిరంగ విచారణ జరిపించుటద్వారా ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులలో నెలకొన్న భయాందోళనలను తొలగించవలసినదిగా పైఅధికారులను కోరుచున్నారు.

కరపత్రాలు వేసి పంచినా, పత్రికలు కోడై కూసినా ఈ ప్రబుద్ధుడు ఆర్. డి. ఓ. ఎంక్వయిరీలో పలాయనం చిత్తగించినా అధికారులు ఎందుకు చర్య తీసుకోలేదో అర్థంకాదు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈ నీతిహీనునిపై నిర్దాక్షిణ్యంగాతగు చర్య గైకొనాలని డిమాండ్ చేస్తున్నారు.

భిన్నత్వంలో ఏకత్వం

— శ్రీ టి. కె బాలరాజు,
రాజుపేట, ఖమ్మంజిల్లా.

పువ్వుల్లో రంగులున్నా....
పూజకు రంగుల్లేవు
ఆవుల్లో రంగులున్నా....
పాలకు రంగుల్లేవు
మనుషుల్లో రంగులున్నా....
రక్తానికి రంగుల్లేవు
భాషల్లో రంగులున్నా
భావంలో రంగుల్లేవు

పి. వి. ఏజన్సీస్

మోడరన్ హైస్కూల్ దగ్గర H No. 1-6-136/3 A. బోయపల్లిగేటు రోడ్ - మహబూబ్ నగర్-509001

ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల - ప్రధానోపాధ్యాయ, సహోపాధ్యాయులకు నూతన విద్యా సంవత్సర శుభకాంక్షలు.

మా దగ్గర స్కూల్ స్టేషనరీ, ప్రశ్నాపత్రాలు మరియు 'సుకుమార్' క్వశ్చన్ బ్యాంక్స్, ఆధునిక మూల్యాంకనా దర్శనీలు, ఇంగ్లీష్ వర్క్ బుక్స్ ప్రత్యేకించి పాఠశాలలకు తగ్గింపు రేట్లపై లభించును.

అనుభవజ్ఞులైన అధ్యాపకుల నేతృత్వంలో పురోగమిస్తున్న అగ్రశ్రేణి విద్యాసంస్థ!

ప్రారంభం నుండి EAMCET ఓరియంటేషన్ శిక్షణ! మా ప్రత్యేకత!

ప్రజ్ఞ

రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి, ఖమ్మం

ప్రతిభ

మహిళా రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల,

రోటరీ నగర్, ఖమ్మం.

Inter, M.P.C., Bi.P.C., T.M. & E.M. లకు అడ్మిషన్లు జరుగుచున్నవి!

ఆఫీసు అడ్రసు :

డా॥ వి. సత్యనారాయణమూర్తి హాస్పిటల్ దగ్గర,

వైరా రోడ్, ఖమ్మం

పత్రిక స్పెషల్, జనరల్ క్యాంపెయిన్ ఫలితాలు

ఐక్య ఉపాధ్యాయ పత్రిక స్పెషల్ జనరల్ క్యాంపెయిన్ ఫలితాలు ఈ క్రింది విధంగా వున్నాయి. కార్యకర్తల అవిరళ కృషి, ఉపాధ్యాయుల అపార ఆదరణ వల్ల ఈ క్యాంపెయిన్లు జయప్రదంగా ముగిశాయి. అందుకు అభినందనాలు తెల్పుకొంటున్నాము.

అయితే గత సంవత్సరం కంటే 614 పత్రికలు, ఇచ్చిన కోటాల కంటే 1868 పత్రికలు తగ్గాయి. ఇది పత్రిక ఆదరణకు తగిన విధంగా లేదనేది గమనించాలి.

స్పెషల్ క్యాంపెయిన్ ఫలితాలు

తూర్పు గోదావరి జిల్లా 813, కృష్ణాజిల్లా 591, ఖమ్మం జిల్లా 578 పత్రికలు చేర్పించి మొదటి, రెండవ, మూడవ బహుమతులకు అర్హులయ్యాయి.

వ్యక్తిగతంగా శ్రీ యస్. గోపాలరావు ఖమ్మం 284, శ్రీ పి. రాజమౌళి కరీంనగర్ 265, శ్రీ డి. లక్ష్మిరెడ్డి ప్రకాశం 211 చేర్పించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు.

మరియు శ్రీయుతులు వి. విశ్వనాథం గుంటూరు 182, యం. డి. అమ్మద్దీన్ మహబూబ్ నగరం 112, యస్. అంజనేయులు నల్గొండ 109, బి. జీవన్ నిజామాబాద్ 84, పి. సూర్యనారాయణరాజు ప॥ గో॥ జిల్లా 79, యస్. కె. ఇబ్రహిం ప్రకాశం 74, వై. మహదేవ్ కృష్ణ 69, జి. నాగేశ్వరరావు కృష్ణ 68 పి. సత్యనారాయణరాజు తూ॥ గో॥ 58, యం. సత్యనారాయణ ప॥ గో॥ 58, కె. మునిరామిరెడ్డి చిత్తూరు 59, రూపశేఖరరెడ్డి చిత్తూరు 52, డి. యస్. మూర్తి తూ గో 51, యస్. కె. మదార్వలి ప్రకాశం 50, ఎ చెన్నకేశవరెడ్డి కర్నూలు 50, పి. వెంకటేశ్వరరావు కృష్ణ 50, యస్. సాంబశివరావు కృష్ణ 50, యం. ఆరోగ్యస్వామి కృష్ణ 50, జి. కృష్ణమనాయుడు చిత్తూరు 50, కె. యస్. రామారావు కృష్ణ 50, పత్రికలు చేర్పించి కన్సొలేషన్ బహుమతులకు అర్హులయ్యారు.

పశ్చిమ గోదావరి, నల్గొండ, కరీంనగర్, కర్నూలు

గత 12 సం॥ల నుండి విద్యారంగంలో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ,
దినదినాభివృద్ధి చెందుచున్న మా సంస్థ ఆధ్వర్యంలో....

బేబిమూన్ హైస్కూల్ & హాస్టల్ (E.M.&T.M.)
చర్చిరోడ్, ఖమ్మం
[ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపు పొందినది]
(హాస్టల్ చేరు విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుచున్నవి)

బేబిమూన్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి
శాంతినగర్, ఖమ్మం
(M.P.C., Bi.P.C. (EM & TM) గ్రూపులకు అడ్మిషన్లు జరుగుచున్నవి)

బేబిమూన్ జూనియర్ కాలేజి
శాంతినగర్, ఖమ్మం
[ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపు పొందినది]
M.P.C., Bi.P.C., (EM&TM) H.E.C., C.E.C., M.E.C., గ్రూపులకు అడ్మిషన్లుజరుగుచున్నవి

1990 మార్చి S. S. C. ఫలితాలు : ఉత్తీర్ణత శాతం 100%
ఫస్ట్‌క్లాస్ : 37, సెకండు క్లాస్ : 17, థర్డ్‌క్లాస్ : 1

గత 3 సం॥ల నుండి ఖమ్మం పట్టణంలో 7 వ తరగతిలో మొదటిర్యాంకు
మా విద్యార్థులే సాధిస్తున్నారు

విద్యాసంస్థలన్నీ వ్యాపారసంస్థలుకావు. అందుకే అనేక ఆధునికసౌకర్యాలనుకల్పిస్తున్నప్పటికి మధ్యతరగతి కుటుంబాలకుసైతం అందుబాటులోవుంటున్న విద్యాసంస్థ....

శ్రీ ఉషోదయ

రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

(కో - ఎడ్యుకేషన్)

జహీర్‌పుర - ఖమ్మం - 507 003

M.PC, Bi.PC, H.E.C.,C.E.C.,

ప్రారంభించిన సంవత్సరము నుండి పబ్లిక్ పరీక్షలలో 90% నుండి 98% ఫలితాలను సాధిస్తున్న విద్యాసంస్థ

శ్రీ ఉషోదయ

రెసిడెన్షియల్ విద్యాలయం

1 నుండి 10 వ తరగతి వరకు

నేలకొండపల్లి - 507 160

పునఃప్రారంభం : జూన్ 13 నుండి

1989-90 S.S.C. ఫలితాలు

పరీక్షకు హాజరైనవారు	148
పాసైన వారు	128
క్లాసులు	107

శ్రీ వల్లూరుపల్లి నరశింహారావుగారి పేరిట రు. 15 వేల వరకు మెరిట్ స్కాలర్ షిప్స్

వి. వి. లక్ష్మీనారాయణ M. A, B. Ed
ప్రిన్సిపాల్

పరిపాలన విభాగపు గౌరవ సలహాదారులు

శ్రీ కె. వి. కామేశ్వరరావు M.A. B.Ed, M. Phil
Head of the Dept (Economics) SSRJ College

శ్రీ డా॥ కె రామోటీరావు, M.B.B.S.

శ్రీ యస్. శరభయ్య, M.A.
Head of the Dept. (Public Administration) S.S.R.J. College

గౌరవ విద్యాసలహా మండలి (సైన్స్‌విభాగం)

శ్రీ జి. పాంబయ్య, M.Sc. (మ్యాథ్స్)
Head of the Dept. (Mathes) S.S.R.J. College

శ్రీ డా॥ యం. జగన్‌మోహనరావు M. Sc., Ph. D. (ఫిజిక్స్)
Head of the Dept (Physics) S.R&B.G.N.R. College

డా॥బి.వి అప్పారావు, M.Sc.. Ph.D(కెమిస్ట్రి)
Head of the Dept. (Chemistry) S.R & B.G.N.R. College

శ్రీ డా॥ బి. పూర్ణచంద్రరావు, M.Sc., Ph.D(బోటని)

శ్రీ డా॥ కె. మల్లారెడ్డి, M.Sc., Ph.D. (కెమిస్ట్రి)
Head of the Dept.(Chemistry) A.S.R. College

కుమారి డా॥ యం. శేమలత M,Sc., Ph.D (జువాలజి)

గౌరవ విద్యా సలహా మండలి (ఆర్ట్స్ విభాగం)

శ్రీ పి. బిలాల్ అహ్మద్, M.A. (Pol. Science)
Head of the Dept S.S.R.J. College

శ్రీ పి. వి అంజనేయులు, M.Com.
Head of the Dept. S.S.R.J. College

శ్రీ డా॥ కె. కోదండ రామాచార్యులు, M.A. Ph.D.
Head of the Dept(Telugu)Nayabazar College

శ్రీ యస్. కృష్ణయ్య, M.A. Eng. (Lit)
Lecturer, Nagulavancha College

నిజామాబాద్ జిల్లాలు కోటాలు అధిగమించి కన్వెన్షన్ బహు మతులు పొందాయి.

జనరల్ క్యాంపియన్ ఫలితాలు

నెల్లూరు 812, ఖమ్మం 268, కృష్ణ 263 పత్రికలు చేర్పించి ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలు పొందాయి. ఇది మే 10 నాటి స్థితి. సబ్ కమిటీ జిల్లాలకు కలిపేదానికి 20వ తేదీ వరకు చూడాలనుకున్న ఫలితాలలో తేడావస్తే 10వ తేదీ పరిగణనలోనికి తీసుకోవలసి వుంటుంది.

వ్యక్తిగతంగా శ్రీ ఆర్. నమ్మయ్య నెల్లూరు 345, శ్రీ యస్. కె జిలానీ బాషా నెల్లూరు 162 శ్రీ యస్. గోపాల రావు ఖమ్మం 136 చేర్పించి మొదటి, రెండవ, మూడవ స్థానాలు పొందారు

మరియు శ్రీ పి రాజమౌళి కరీంనగర్ 125, శ్రీ కె. వేణు గోపాల్ నెల్లూరు 122, శ్రీ వి. విశ్వనాధం గుంటూరు 87, శ్రీ పి. బాబుల్‌రెడ్డి నెల్లూరు 80, శ్రీ యం. డి ఖమ్రుద్దీన్ యం. నగర్ 77, శ్రీ బి. జీవన్ నిజామాబాద్ 64, శ్రీ కె. మునిరామిరెడ్డి చిత్తూరు 57, శ్రీ పి మహేశ్వరరావు శ్రీకాకుళం 57, శ్రీ యస్. ఆంజనేయులు నల్గొండ 52, శ్రీ డి. రామిరెడ్డి కడప 50, శ్రీ యం. యల్. యస్ శాస్త్రి కృష్ణ 50, శ్రీ డి. లక్ష్మిరెడ్డి ప్రకాశం 50, పత్రికలు చేర్పించి కన్వెన్షన్ బహుమతులకు అర్హులయ్యారు.

నెల్లూరు, చిత్తూరు, ఖమ్మం జిల్లాలు కోటాలు అధిగ మించాయి.

జనరల్ క్యాంపెయిన్‌లో 10 పత్రికలు పైన చేర్పించినవారు

సర్వశ్రీ పి వి వి సత్యనారాయణ,ఖమ్మం 45,ఎన్ నరసింహ స్వామి వరంగల్ 42 వై మహదేవ్,కృష్ణ 12, పి దామోదర్,వరం గల్ 12, పి మహమ్మదాలి,అనంతపురం 11,డి రమేష్‌బాబు,కృష్ణ11 టి కృష్ణయ్య, కర్నూలు 10, వై జి శౌరయ్య, వరంగల్ 12, పి వెంకటసుబ్బయ్య 27, పిచెన్నకేశవరావు, ఆదిలాబాద్ 10,బి వి గురుమూర్తి, కృష్ణ 10, పి ఎస్ ఎస్ ఎన్ శాస్త్రి, తూ.గో 10, పి ఎస్ ఎన్ శర్మ, ప్రకాశం 14, టి నరసింహ, ఎం నగర్ 12, కె ఏడుకొండలు, తూ గో 15, కె మాలకొండయ్య ప్రకాశం 10, జి ఎన్ ప్రసాద్, ప గో 12, ఎ చెన్నకేశవరెడ్డి, కర్నూలు 21, బి నరేంద్ర, ఎం నగర్ 10, డి నరసింహారెడ్డి, హైదరాబాదు 15.

సెంటర్ సెక్రెటరీ ఎన్నిక

శ్రీ జి వి యల్ యన్ శర్మ అమలాపురం మండలం బండారులంక సెంటరు సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఉపాధ్యాయ సోదరులకు నూతన విద్యా సంవత్సర శుభాకాంక్షలు

ఎప్పటివలె ఈ విద్యా సంవత్సరంలో కూడా మా పరీక్ష పేపర్ల స్కీమును ప్రారంభిస్తున్నాం. గత సంవత్సరం మా స్కీములోని సభ్యులకు మా కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ సంవత్సరం కూడా తమ సహాయ సహకారాలు మాకు అందిస్తారని ఆశిస్తున్నాము.

పూర్తి స్కీము :- (4 యూనిట్లు + 3 టెర్మినల్స్)

2వ తరగతి	—	ఒక్కసెట్టు -	రు. 3-25
3వ తరగతి	—	” -	రు. 3-50
4వ తరగతి	—	” -	రు. 3-75
5వ తరగతి	—	” -	రు. 5-00

4 యూనిట్లు మాత్రమే :-

6వ తరగతి	—	రు. 3-75
7వ తరగతి	—	రు. 3-75
8వ తరగతి	—	రు. 4-25
9వ తరగతి	—	రు. 4-25
10వ తరగతి	—	రు. 4-25

స్వయంగా మా కార్యాలయానికి వచ్చి తీసుకెళ్ళే వారికి 20%, పోస్టు ద్వారా తెప్పించుకొను వారికి 10% మినహాయింపు ఉంటుంది. ఉచిత బహుమతులు షరా మామూలే. ఇతర వివరాలకు సంప్రదించండి.

పి. వి. ఏజన్సీస్

స్టేషన్‌రోడ్డు — ఖమ్మం-507 001 ఫోన్. 3034

ప్రశ్నోత్తరాలు

నిర్వహణ : శ్రీ కె. జోజయ్య, యు టి.యఫ్. కార్యదర్శి

శ్రీ కె. తిరుపతిరెడ్డి, విజయవాడ, కృష్ణ.

ప్రశ్న : పెన్షన్‌లో కొంతభాగమును కమ్యూట్‌చేసియుండి నచో సదరు భాగమునకు రిలీఫ్ (కరువుభత్యం) చెల్లించబడదని బ్యాంకు అధికారులు తెలిపే అభ్యంతరం సరియైనదేనా ?

జవాబు : బ్యాంకు అధికారులు తెలిపెడి అట్టి అభ్యంతరం సరియైనదికాదు. మంజూరైన పూర్తిపెన్షన్ (కమ్యూట్ చేసిన పెన్షన్ భాగముతోనహా)పై రిలీఫ్‌ను చెల్లించాలి. ఆ విధంగా అన్ని ట్రెజరీ కార్యాలయాలలోను చెల్లిస్తున్నారు. జి. ఓ. 7, తేదీ: 11-1-75 (ఐక్య ఉపాధ్యాయ-ఫిబ్రవరి75లోని పేరా-5(డి) నందు "The term Pension for the purpose of calculating relief....shall the temporary inereases include granted before the issue of these orders, the commuted portion of pension if any...." అనియున్న నిబంధనను పరిశీలించండి.

శ్రీ టి. కృష్ణారెడ్డి, మార్పాల, యం.నగర్.

ప్రశ్న : గ్రాట్యూటీ పరిమితిని లక్షరూపాయలకు పెంచ డంతోపాటు విధించిన షరతులను వివరించండి.

జవాబు : ప్రస్తుత ఫార్ములా ప్రకారము ప్రతి అర్ధ సం॥ సర్వీసుకు చివరినెల జీతములో 1/8 వంతున చివరి నెల జీతము (Pay)నకు 20రెట్లు పరిమితితో రు.50 వేలు మించకుండా గ్రాట్యూటీ చెల్లించబడుచున్నది. క్రొత్తగా యిచ్చిన జి.ఒ. 242 తేదీ 4-5-80 (యీ సంచికలోని) ప్రకారము ప్రతిఅర్ధసం॥ సర్వీసుకు చివరినెల జీతములో $\frac{1}{4}$ వంతున చివరినెల జీతమునకు 16½రెట్లు పరిమితితో రు. లక్షకు మించకుండా గ్రాట్యూటీ చెల్లించబడుతుంది. ఈరెండిం టిలో ఏ ఫార్ములా ప్రకారము గ్రాట్యూటీ నిర్ణయించబడాలో తెలియజేస్తూ ఉద్యోగి తన రిటైర్మెంటుకు సంవత్సరంముందుగనే ఆప్షన్ యివ్వాలి.

శ్రీ ఏ. శంకరరావు, పడమట నర్సాపురం, ఖమ్మంజిల్లా

ప్రశ్న : 1-9-70 నుండి అన్‌ట్రెయిన్డ్ టీచరుగా పని చేస్తూ 1981 లో సె. గ్రే. ట్రెయినింగ్ పాసయ్యాను. అందు వలన 1-9-70 నుండి పేపరు యింక్రిమెంట్లు యిచ్చారు. 10/15 సం॥ల స్కేళ్ళకు నా సర్వీసును 1-9-70 నుండి లెక్కించ వచ్చునా?

జవాబు : లెక్కించవచ్చును. మెమో నెం. 1251.... తేది : 6-2-84 (అ. ద. -9: పేజి-180) ప్రకారం యింక్రి మెంట్లు మంజూరుకు పరిగణించబడిన సర్వీసంతయు 10/15 సం॥ల స్కేళ్ళ మంజూరుకు పరిగణించబడును. కనుక యింక్రి మెంట్లు మంజూరుకు పరిగణించబడిన మీ అన్‌ట్రెయిన్డ్ సర్వీసు కూడ 10/15 సం॥ల స్కేళ్ళకు లెక్కింపబడును. సదరు విషయం పాఠశాల విద్యా సంచాలకులవారి ఆర్. సి. నెం. 3163/ సి 2-4 తేది : 25-6-86 (అ. ద. -9; పేజి-204) ద్వారా స్పష్టపరచ బడినది.

శ్రీ కె. లక్ష్మీనారాయణ, పెదిరేశ్వరం, తూ॥గో॥

ప్రశ్న : ది. 30-7-55 నుండి సె. గ్రే. గా పనిచేయుచూ ది. 30-4-87 న స్వచ్ఛంద పదవీ విరమణచేసి పెన్షన్ పొందు చున్నాను. 22 సం॥ల స్కేలు పొందుటకు నేను అర్హుడనేనా? ఎవరికి దరఖాస్తు చేయాలి? వివరించండి.

జవాబు : 1-7-86 నాటికి 22 సం॥ల సర్వీసు కలిగియున్న మీరు సదరు తేదీనుండి 22 సం॥ల స్కేలు (1330-2630) పొందు టకు అర్హులే. అందుకొరకై మీరు మీ మేనేజిమెంటువారికి దర ఖాస్తు చేయండి. వేతన నిర్ణయం జరిగిన తదుపరి పెన్షన్ రివిజన్ జరుగుట కొరకు మేనేజిమెంటు ద్వారా జిల్లా విద్యాశాఖాధికారికి దరఖాసు పంపుకొనండి.

శ్రీ ఎస్.వి. రామారావు, కడప, ప॥గో॥

ప్రశ్న : 10-7-65 నుండి బి యిడి గా పనిచేస్తున్న నేను నా జూనియర్ కంటే తక్కువ వేతనం పొందుచున్న కారణంగా జి ఓ. 14 ప్రకారము మేనేజిమెంటువారు నా యింక్రిమెంటు తేదీని ప్రీపోన్మెంటు చేసినారు. దానికి ఆడిట్‌వారు అభ్యంతరం తెలి పారు. నేను ప్రీపోన్‌మెంటు పొందుటకు మార్గాంతరం తెలపండి.

జవాబు : జి.ఓ. 14 నందలి వాక్యనిర్మాణలోపం కారణంగా కొన్నిచోట్ల ఆడిట్‌వారు ప్రీపోన్‌మెంటు చేయుటపై అభ్యంతరం తెల్పుచున్నారు. సదరు వాక్య నిర్మాణలోపాన్ని సవరించే ఉత్త ర్వులకొరకు కృషిజరుగుచున్నది అయినా మీరు 1-12-82 నుండి ఆటోమెటిక్ అడ్వాన్సుమెంటు స్కీము స్కేల్సు పొందుచున్నారు. గనుక జి. ఓ. 14తో సంబంధము లేకుండగనే జి ఓ 58(అ.ద.-6, పేజి-34) మరియు ఎల్.ఎఫ్ డైరెక్టరుగారి మెమో నెం. 1098 (అ ద.-9, పేజి-335) ప్రకారము మీ ఇంక్రిమెంటును ప్రీపో న్మెంటు చేయాలి.

శ్రీమతి వి.ఎల్. సామ్రాజ్యం, వినుకొండ, గుంటూరుజిల్లా.

ప్రశ్న : టి.టి సి అర్హతతో సె. గ్రే. టీచరుగాపనిచేస్తూ బి యిడి ; ఎం. ఎ. అర్హతలను పొందాను వాటిలో బి.యిడి కి మాత్రమే ఇంక్రిమెంటు నిచ్చి, ఎం.ఎ. (జూన్ 89)కి రాదంటు న్నారు అదనపు యింక్రిమెంట్లు ఒకక్యాడరులో ఒకసారిమాత్రమే మంజూరు చేయబడతాయనియు, అటుపై పొందిన అదనపు అర్హత లకు యింక్రిమెంట్లు మంజూరు చేయబడవనియు చెప్తున్నారు. అట్టి అభ్యంతరం సరియైనదేనా?

జవాబు : అట్టి అభ్యంతరం సరియైనది కాదు. "The additional increments will be admissible only once.... అనియున్న నిబంధనకు వక్రభాష్యం చెప్పేవారు. అట్టిఅభ్యంతరా

లను లేవదీస్తుంటారు. ఒకఅదనపు అర్హతకు ఒకసారి మాత్రమే అదనపు యింక్రిమెంటు మంజూరు చేయబడుతుందని దాని అర్థము తప్ప, మరియొక యింక్రిమెంటును మంజూరు చేయరాదని దాని భావంకాదు.

శ్రీ వి. వి. సుబ్బారావు, తిరువూరు, కృష్ణాజిల్లా

ప్రశ్న : నా మొత్తం సర్వీసు 30 సం॥లు. మొదట సె. గ్రే. గాను, 72 నుండి గ్రేడు-II హిందీ పండిట్ గాను, జనవరి 89 నుండి తిరిగి సె. గ్రే. గాను పనిచేయుచున్నాను. డిసెంబరు 82లో గ్రేడు -I అర్హతలను పొందాను. అయినా పి.ఎ.టి. పరీక్ష పాస్ కావల్సివుందని చెప్తూ 22 సం॥ల స్కేలును మంజూరు చేయలేదు. అట్టి అభ్యంతరం సమంజసమేనా?

జవాబు : అట్టి అభ్యంతరం సమంజసమైనదికాదు. తదుపరి ప్రమోషన్ పోస్టు అర్హతలను కలిగియున్నవారు పి.ఎ.టి. పరీక్ష పాస్ కావలసిన అవసరంలేదు. పాఠశాల విద్యాసంచాలకుల వారి ఆర్. సి. నెం : 1/యస్ పి సి/ 84' తేది 5-6-84 (అ. ద. -9: పేజి -185) ద్వారా సదరు విషయము స్పష్టపరచబడినది.

శ్రీ యం. ఎ. వజీర్ అహమ్మద్, కలికిరి, చిత్తూరుజిల్లా

ప్రశ్న : నేను గ్రేడు -II ఉర్దూ పండిట్ గా పనిచేస్తూ 10-8-89 నుండి గ్రేడు -I స్కేలును పొందుచున్నాను. అందు వలన నేను పొందిన యం. ఎ. (1988) అదనపు అర్హతకు బి.యిడి. వుంటేనే అదనపు యింక్రిమెంటు మంజూరు చేయబడుతుందని చెప్పటం సరియైనదేనా?

జవాబు : అట్టి అభ్యంతరం సరియైనదిగాదు. జి. ఓ. 330 ప్రకారము మీరు గ్రేడు-I స్కేలును పొందుచున్నను, మీరు గ్రేడు -I పోస్టులో అబ్జార్బు అయ్యేవరకు గ్రేడు-II గానే పరిగణించబడతారు. అందుచే జి.ఓ. 91 (అ. ద - 8; పేజీ-71) ననుసరించి మీకు అదనపు యింక్రిమెంటును మంజూరుచేయాలి.

శ్రీ బి. జీవన్, నిజామాబాద్

ప్రశ్న : ఒక ప్రాథమిక పాఠశాలలో 22సం॥ల సర్వీసుతో ఒక హైయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయుడు, 6 సం॥ల సర్వీసుతో ఒక సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు పనిచేయుచున్నపుడు సీనియర్ అయిన హైయ్యర్ గ్రేడు ఉపాధ్యాయుని ప్రధానోపాధ్యాయునిగా నియమించు అవకాశమున్నదా?

జవాబు : అట్టి అవకాశములేదు. వారిద్దరు వేర్వేరు క్యాడర్లకు చెందినవారుగనుక సీనియారిటీ కొరకు వారి సర్వీసులను పోల్చరాదు. పైగా హైయ్యరు గ్రేడు కంటె సెకండరీ గ్రేడు ఉన్నత స్థాయికి చెందిన క్యాడరు గనుక సె. గ్రే. ఉపాధ్యాయుడినే ప్రధానోపాధ్యాయునిగా నియమించాలి. సె. గ్రే. సీనియారిటీ ప్రాతిపదికగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులను నియమించాలని మెమో నెం. 7009-హెచ్ 1/68-2 విద్య తేది 30-9-69 (అ.ద.-3, పేజి-58) మరియు జి.ఓ. 896 విద్య తేది 16-6-69 (అ.ద.-3, పేజి-96) లందు స్పష్టముగా పేర్కొనబడినది పరిశీలించండి.

శ్రీ కె సత్యనారాయణరావు, మొవ్వ, కృష్ణాజిల్లా

ప్రశ్న : సె. గ్రే గా పనిచేస్తున్న నేను, నా తండ్రి అనారోగ్య కారణంగా, బి యిడి ప్రమోషను వద్దని వ్రాసి యిచ్చాను. నా తండ్రి మరణించుట వలన తిరిగి నేను బి యిడి ప్రమోషను కోరుటకు అవకాశమున్నదా?

జవాబు : అట్టి అవకాశము లేదు. కారణమేదైనను ప్రమోషను అక్కరలేదని ఒకసారి వ్రాసియిచ్చిన తదుపరి, ప్రమోషను కావాలని తిరిగి కోరే అవకాశంలేదు. మెమో నెం : 8....జిఎడి, తేది : 18-1-84 (ఐ ఓ —ఆగస్టు 88)ని పరిశీలించండి.

శ్రీ వి రాఘవరెడ్డి, పులివెందుల, కడపజిల్లా

ప్రశ్న : అన్ఎయిడెడ్ సర్వీసు కాలానికి అర్ధజీతపు సెలవు, సంపాదిత సెలవును పొందే అవకాశమున్నదా? మరియు వేసవి సెలవులలో ఎన్నికల డ్యూటీ చేసినపుడు సంపాదిత సెలవు పొందే అవకాశమున్నాదా?

జవాబు : అప్రూవ్డ్ అన్-ఎయిడెడ్ పోస్టులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వ నిబంధనల మేరకు జీతభత్యములను సెలవును యివ్వవలసి వున్నది. వేసవిలో ఎన్నికల డ్యూటీ చేశారు గనుక నిబంధన మేరకు సంపాదిత సెలవును జమచేయాలి.



మీరూ చదివారా?

రైలుబడి

— కె. పద్మజ

ఒకటవ తరగతి చదివే టొట్టోచాన్‌ని తన అల్లరితో మొత్తం తరగతినే చెడగొడుతుందని బడిలోనుంచి బయటకుపంపి వేస్తారు.

ఆ టొట్టోచానే పెద్దయ్యాక జపాన్‌లో అందరికంటే ఎక్కువ ఆదరణ పొందిన టి.వి. వ్యాఖ్యాతగా ఐదు సం॥ల పాటు వరుసగా ఎన్నికయింది రేడియో, టి.వి.ల్లో తనకృషికిగాను ప్రతిష్ఠాత్మకమైన బహుమతులను గెలుచుకోవడమేగాక, ప్రపంచవన్యప్రాణిసంస్థ జపాన్ విభాగానికి డైరెక్టర్‌గానూ, యునిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్‌గానూ నియమింపబడింది. ముఖ్యంగా తనకు ప్రియాతిప్రియమైన హెడ్‌మాష్టర్ సొసాకు కొబయాషి గురించి టోమో (రైలుబండి)లో ఆమె గడిపిన కాలం గురించి వ్రాసిన యీ పుస్తకం జపాన్‌లోని పదేళ్ళచిన్నారులనుంచి 103 ఏళ్ళవృద్ధుల వరకు అందరి ఆదరాభిమానాలనందుకుంది. విద్యారంగపు దుస్థితిని చూసి అసలు ఈ రంగాన్నే వదిలేద్దామని ఆలోచిస్తూండగా కొబయాషి భావాలు తమకు ప్రేరణనిచ్చాయని మళ్ళీ యీ రంగంలోనే కృషి చేద్దామనుకుంటున్నామని ఉన్నతపాఠశాలలోని యువ ఉపాధ్యాయులు కొందరు వ్రాశారు. ఇంగ్లీషు, చైనా, కొరియా భాషల్లో కూడా ప్రచురింపబడి పాఠకులను విశేషంగా ఆకట్టుకుంది.

సొసాకు కొబయాషి పిల్లల ప్రతి కదలికా తెలిసిన మనిషి పిల్లలందరూ ఒక సహజాతమైన ఉత్తమ స్వభావంతో జన్మిస్తారని ఆయన నమ్మకం ఈ మంచితనమంతా వాతావరణంవల్లా, వాళ్ళ మీద పెద్దల తప్పుడు ప్రభావంవల్లా అతిసులభంగా ధ్వంసమైపోతుందని ఆయన అభిప్రాయం. ఈ మంచి స్వభావాన్ని వెలికితీసి అభివృద్ధి చేయడమే ఆయన లక్ష్యం. తద్వారాపిల్లల్ని వ్యక్తిత్వం గల మనుషులుగా తీర్చిదిద్దడం ఆయన ఆశయం.

"పిల్లల్ని ప్రకృతికి వదిలేయండి. వాళ్ళఆకాంక్షలనుకుదించేయకండి; వాళ్ళకలలు మీ కలలకంటే విశాలమైనవి, అద్భుతమైనవి" అని ఆయన కిండర్‌గార్డెన్ టీచర్స్‌కి చెప్పేవాడు ఆయన ఆలోచనల కనుగుణంగా 1937లో "టోమోగాకుయెన్" (రైలుబడి)ని స్థాపించారు. అందులో మొత్తం 50 మంది విద్యార్థులు వుండేవారు.

పిల్లల ఆలోచనా ధోరణి తెలుసుకునేందుకు వారికి ఆసక్తి వున్న విషయంలో రాణించేందుకు వీలుగా, ఉదయమే టీచర్ ఆ రోజు చదవాల్సిన పాఠాల గురించి చెప్పి, ఎవరికిష్టమైన దానితో వారు మొదలెట్టుకునే స్వేచ్ఛను పిల్లలకిచ్చేవారు. మధ్యాహ్నం షికార్లలోనే విజ్ఞానశాస్త్రం, చరిత్ర, జీవశాస్త్రాలకు సంబంధిన విషయాలు నేర్చుకునేవారు. హెడ్‌మాష్టర్ పర్యవేక్షణలో పిల్లల మధ్యాహ్నభోజనం; ఆ సమయంలోనే ఎవరికిష్టమైన విషయంపై వారు మాట్లాడాలనే నియమం; ఈత; వేసవి సెలవల్లో షికార్లు; ధైర్యాలపోటీలు; వేడివేడి ఊటల్లో స్నానాలు; వనభోజనాలు; ఆటలపోటీలు– వీటితో ప్రతిరోజూ ఉదయం ఎప్పుడెప్పుడు బడికెళ్ళాలా అనే ఆతృత, బడి వదిలినా ఇంకా అక్కడే వుండి ఆడుకోవాలనే ఉత్సాహం– అక్కడ చదివే ప్రతి విద్యార్థిలోనూ కనబడేవి. సంవత్సరానికి ఒకసారి జరిపే ఆటలపోటీల్లో దాదాపు అన్ని ఆటల్లో వికలాంగుడైన టాకాహాషికే మొదటి బహుమతి వచ్చేలా ఆటల్ని కనిపెట్టి, మానసికంగా ఆ అబ్బాయికి బలాన్నిచ్చేవాడు. పెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీలో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న టాకాహాషి, ప్రతి చిన్న విషయంలోనూ హెడ్‌మాష్టర్ ఇచ్చిన ధైర్యమే తనకు జీవితం పట్ల ఒక దృక్పథం అలవడ్డానికి కారణం అని చెప్పుకుంటాడు.

ఒక రాత్రివేళ బి 29 బాంబర్ విమానాలనుండి పడిన బాంబులు టోమోను మింగేశాయి. టోమోలాంటి పాఠశాలలు గనుక ఇప్పుడున్నట్లయితే ఇవాళ హింసా ప్రవృత్తి యింతగా వ్యాపించేది కాదని, మధ్యలో చదువు మానుకునే పిల్లల సంఖ్య ఇంత ఎక్కువగా వుండేదికాదని రచయిత్రి బలమైన అభిప్రాయం.

టొట్టోచాన్ తల్లికూడా గుర్తుంచుకోవాల్సిన వ్యక్తి. టొట్టోచాన్‌ను మొదటి బడినుండి పంపించినప్పుడు తను బాధపడినా, పాత బడినుంచి పంపించేశారని తెలిస్తే ఆ చిన్నమనస్సు నొచ్చుకుంటుందని, కొత్తబడికి వెళ్తావా అని మాత్రమే అడుగుతుంది. పిల్లల్లో కొత్త విషయాలపట్ల వుండే కుతూహలాన్ని అర్థంచేసుకోగలదు. పిల్లలు అర్థం చేసుకునేలా సున్నితంగా మందలించగలదు.

ప్రస్తుతం టోమో లాంటి పాఠశాలలు లేకపోవచ్చు. టోమోలో లాగానే చెయ్యడానికి అవకాశాలు లేకపోవచ్చు. కానీ పిల్లల ఆలోచనలను, అల్లరి పనులను అర్థంచేసుకొని, వాళ్ళు సరిదిద్దుకునేలా మందలించే తీరు, పిల్లల కాయవయిచ్చే ప్రోత్సాహం ఈనాటి పెద్దలు, విద్యారంగంలో పనిచేసే ఉపాధ్యాయులు గమనించగలిగితే పిల్లల ప్రతిభను దేశ ప్రయోజనాలకు అనుగుణంగా ఉపయోగించవచ్చు. పుస్తకం మొదట్నుండి చివరవరకూ ఆసక్తికరంగా చదివించేలా వుంది. ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం. మూల రచయిత్రి టెట్సుకో, కురోయనాగి అనువాదకులు. ఈశ్వరి యన్. వేణుగోపాల్ 'రైలు బడి' ప్రచురణ కర్తలు హైదరాబాద్ బుక్ ట్రస్ట్. వెల 16/-

వానరుడు - నరావతరణ

— 'నాగటి'

'శాస్త్రవిజ్ఞాన పరిచయం' శీర్షికతో ప్రముఖ పత్రికా రచయిత శ్రీ ఎస్. వెంకట్రావు రచనను ప్రజాశక్తి బుక్‌హౌస్

(మిగతా 18వ పేజీలో)

క్రీడారంగం

వ్యాయామం మరియు వ్యసనము

గుత్తా బాలశౌరి, రెంటచింతల

వ్యాయామానికు, వ్యసనానికు సంబంధం ఏమిటి? వ్యసనమును వ్యాయామము నివారించగలదా? ఈ ప్రశ్నలకు సమాధానం కొరకు కొన్ని పరిశోధనలు జరిగినవి.

మత్తు మందులను ఎక్కువ తీసుకొనువారికి మెదడు సక్రమముగ పనిచేయదు. చివరకు అది వ్యసనంగా మారుతుంది. వ్యసనమంటే చిన్న చిన్న భౌతిక అవసరాలుకూడ మత్తుమందు మీదనే ఆధారపడి యుండటం. వ్యసనం అనే పదమును శాస్త్రీయ సైన్సు సాహిత్యంతోనే కాక నిజ జీవితంలోని కార్యకలాపములకు కూడా దీనిని వినియోగించుచున్నారు. ముఖ్యముగా వ్యాయామమును గురించి.

వ్యాయామ విన్యాసములకు, వ్యాయామ కార్యకలాపాలకు వ్యత్యాసమున్నది. 1984లో పి.జె. కాస్పర్‌సన్, కె.యి. పావెల్, మరియు జి.ఎమ్. కృష్ణన్‌సన్ అను సాంక్రమిక రోగ విజ్ఞాన శాస్త్రజ్ఞులు ఈ వ్యాయామ కార్యకలాపములను ఈ విధంగా సూత్రీకరించిరి.

"అసిపంజర కండరముల ద్వారా, శరీర కదలికలు జరిగి, విడుదలైన శక్తి ఖర్చగును."

వ్యాయామ విన్యాసమనగా, ప్రణాళికా బద్ధముగ, సమగ్ర విన్యాస పట్టికలు, పునరుక్తమగుచు మరియు ప్రయోజనాత్మకమై ఒకటి లేదా అనేకమైన భాగముల దృఢత్వమును, శక్తిని అభివృద్ధి చేయుటకు మరియు సక్రమముగ పని చేయించు లక్ష్యము గలిగి యుండుట.

అమెరికా, సోషలిస్టు దేశాలలో ప్రతినిత్యం వ్యాయామ విన్యాసము చేయువారు రోజు రోజుకు అధికమగుచున్నారు. వ్యాయామ విన్యాసాలు వ్యసనంగా మారుచున్నవా?

వ్యాయామానికి సంబంధించిన వ్యసనం రెండు రకములు. ఒకటి "అనుకూల వ్యసనం" రెండు "వ్యతిరేక వ్యసనం" వ్యసనమంటేనే వ్యతిరేక అర్థం. అయితే అనుకూల వ్యసనమనేది విపరీతార్థంగా కన్పిస్తుంది. మత్తుమందు వ్యసనంగా గలవారు వ్యక్తిగతంగాను, సమాజానికి హానిచేయువారలని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ధయించింది. మరి వ్యసనం "అనుకూలం" ఎలా అవుతుంది?

అనుకూల వ్యసనం

విలియం గ్లాసర్ అను మానసిక వ్యాధుల నిపుణుడు, "అనుకూల వ్యసనం" అను భావమును ప్రవేశపెట్టెను. పరుగెత్తుట, మానసిక ఏకాగ్రతను సాధన చేయుట అనేకమార్లు చేసిన వ్యసనంగ వారు భౌతికముగ, మానసికముగ దృఢత్వమును సంపాదించుదురు. అదే అనేకమార్లు మత్తు పదార్థములు వ్యసనంగ సేవించినవారు మానసికంగా, భౌతికంగా బలహీనులగుదురు. రెండు వ్యసనముల మధ్య గల వైరుధ్యమును గమనించండి. పరుగెత్తుట, మానసిక శక్తిని మరియు జీవితమునుండి సంతృప్తిని పెంపొందించును. గ్లాసర్ దీనికి "అనుకూల వ్యసనమని" పేరిడెను.

మానవుని జీవనవిధానంమీద అనుకూల వ్యసనం కన్న వ్యతిరేక వ్యసన ప్రభావం ఎక్కువగాయుండును. వ్యతిరేక వ్యసనం మంచిదిగా అనిపించును. అయితే హాని చేయును. అనుకూల వ్యసనం విసుగనిపించును. అయితే మంచిచేయును.

గ్లాసర్ చేసిన వ్యసన రకములను చాలామంది అంగీకరించలేదు. పరుగు, వ్యక్తుల జీవిత విలువలను పెంచును.

ఎస్ పీలే, కొలంబియా యూనివర్శిటీ, దీర్ఘ కాలము వ్యాయామము శరీరానికి మంచిదని దృఢాభిప్రాయమును వ్యక్తపరచిరి అయితే వ్యసనం అనుపదమును ఉపయోగించుటకువ్యతిరేకించెను. వ్యసనము అనునది రోగ విజ్ఞాన శాస్త్రమునకు సంబంధించినది. ఆరోగ్య అలవాట్లు పలుమార్లు మరల, మరల చేయునవి, మరియు శరీరమునను అనుకూల ఫలితములను యిచ్చినవని ఎస్. పీలే భావించెను. ఉదాహరణకు "పరుగెత్తుట" అనునది మంచిఅలవాటు ఎందుకనగ అది జాగ్రత్తపడుటకు దోహదంచేయును, ఆత్మగౌరవమును పెంచును, ఆనందమును అందించును. మిగిలిన కార్యక్రమములలో భాగస్వాములగుటకు మార్గము సుగమముచేయును.

పరుగు - వ్యసనము

కొంతమంది మత్తుమందువ్యసనం ఎలాంటిదో పరుగు వ్యసనముకూడ అలాంటిదేనని చెప్పవచ్చు, పరుగువ్యసనం వలన లాభములధికమని వివరించిరి. మత్తుమందు వ్యసనపరులకన్న పరుగు వ్యసనపరులు రోగ లక్షణములను త్వరగా పోగొట్టుకొనగలరు. మత్తుమందు వ్యసనపరులు దానికి బానిసలై తమ వ్యక్తిత్వమును కోల్పోదురు. అయితే పరుగువ్యసనపరులు తమ వ్యక్తిత్వమును ఉన్నత స్థాయికి పెంచుకొందురు

జె.ఎఫ్. ఫిక్స్ జాగింగ్ ఉద్యమ పితామహుడు మరియు ఎం.ఎల్. సాబెస్ మేరిలాండ్ యూనివర్శిటీ పరిశోధకులు పరుగెత్తువారి ఉన్నత స్థాయిని గురించి వివరించిరి. పరుగెత్తు సమయంలో సుఖంగా జీవించవలయునను అనుభూతిని పెంచుకొందురు. క్షేమముగా యుండవలయునను భావమును ప్రబలంచేయును. ప్రకృతిని ఆరాధించు తత్వం పెరుగును. కాలం విలువను స్వల్ప ప్రాధాన్యతను అనుభవ ప్రగాహ్యంలోనికి తెచ్చుకొందురు.

వ్యాయామము వలన క్షేమముగ జీవించగలమను భావమును శాస్త్రజ్ఞులు, సాధారణ ప్రజలు గట్టిగ అంగీకరించుచున్నారు కెనడా దేశమునందు జరిపిన సర్వే ప్రకారం శరీర వ్యాయామం వలన

చురుకుదనం గలిగినవారు మానసిక శక్తిని కూడ అధికముగా కలిగి యున్నారని తెలినది.

మరియొక ఆధునిక పరిశోధన ప్రకారం: నిరంతరం, నియమానుసారం దేహదారుఢ్యం కొరకు మరియు ఆరోగ్యం కొరకు కృషి చేయువారి జీవితము; పై విధముగ కృషి చేయనివారి జీవితముకన్నా, ఆనందంగా సాగుతున్నదని తెలింది తమ వ్యక్తిత్వం మెరుగైనదని మొదటి రకంవారు భావిస్తున్నారు.

వ్యాయామం వలన మెదడునందు, కేంద్ర నాడీమండలము నందు కొన్ని రసాయనిక పదార్థములు అధికముగా స్రవించును. ఈ రసాయనిక పదార్థములు శరీర నొప్పులను తగ్గించి ఆనందంగా జీవించు భావమును పెంపొందించును. వ్యాయామం మరల మరల చేయవలయునను భావము వారియందు అధికమగును. అందువలన వారు నిరంతరము క్రమబద్ధముగా వ్యాయామం చేయుదురు. దీనిని వ్యసనం అనటంలో తప్పనిపించటం లేదు.

అధిక వ్యాయామం అనర్థకమా ?

పలురకముల వ్యాధులలో దీర్ఘ కాలిక వ్యాయామము ఉత్తమ ఫలితముల నిచ్చినది. అయితే అన్ని సందర్భములలో అది నిజము కాదు. నిరంతర వ్యాయామం వలన వ్యతిరేక వ్యసనం కొంత మందిలో పెంపొందుచున్నది. మత్తుమందు వ్యసన పరులకు వీరికి కొన్ని విషయములలో పోలికలు గలవు. మొదట వీరు వ్యాయామమునకు బందీలగుదురు. వారి జీవన విధానమును వ్యాయామం చుట్టు నిర్మించుకొందురు. దీనివలన తమ బాధ్యతలనుండి దూరమగుటకు ప్రయత్నించుదురు. వ్యాయామం చేయనందున వారి నుండి కొన్ని గుర్తులు నిష్క్రమించును. సహజముగ ఆతురత, త్వరగ ఉద్రేకము చెందుట, అవిశ్రాంతిగా మసలుట, నిద్రలేమిని అనుభవించుట మొదలయిన మార్పులు చోటుచేసుకొన గలవు. పథకం ప్రకారం వ్యాయామానికి విశ్రాంతి యిచ్చిన పై మార్పులు సంభవించవు. అయితే అనుకోకుండా అంతరాయం కలిగిన యెడల మార్పులు సంభవించును.

వ్యాయామం అతిగా చేయటం వలన కొన్ని కీళ్ళవ్యాధులు, ఎముకలకు దెబ్బలు, కొన్ని సమయాలలో నరాల బలహీనతలు కలుగవచ్చును స్త్రీలకు సంబంధించిన ఋతుక్రమములో మార్పులు సంభవించును. ఋతుక్రమము ఆగిపోవడం సంభవించగలదు.

మత్తుమందుకి ప్రతిక్రియ వ్యాయామము

వ్యాయామము అనుకూల, ప్రతికూల వ్యసనములతో సంబంధం కలిగియున్నను, మద్యపాన వ్యసనమును, మత్తు మందుల వ్యసనమును మాన్పుటకు ప్రధాన వైద్య ప్రక్రియగ ఉపయోగపడుచున్నది

మద్యపాన వ్యసనం వలన హాస్పటల్‌కి వెళ్ళినవారు రోజుకి ఒకమైలు చొప్పున 20 రోజులు "జాగింగ్" చేయవలయును. జాగింగ్ చేయనివారితో పోల్చినప్పుడు జాగింగ్ చేసిన వారి పరిస్థితి బాగున్నదని తెలింది.

వ్యాయామం వలన మద్యపాన వ్యసనం వారిని మత్తు మందుల వ్యసనంవారిని రక్షించవచ్చునని చాలా పరిశోధనలలో తేలింది. అయితే అది ఒక పథకం ప్రకారం ప్రణాళికా బద్ధంగా జరుగవలయును. దీనివలన మెదడునందు మార్పులు చెంది వ్యసనాల నుండి చాలామంది విముక్తి చెందిరి అయితే వ్యసనముల నుండి విముక్తి చెందాలను పట్టుదలకూడా వారిలో అవసరము.

మద్యపాన వ్యసనం వున్నవారు క్రమబద్ధంగా వ్యాయామం చేసిన యెడల కొంత మేలు పొందవచ్చునని భావిస్తున్నారు. అయితే ఎంత సమయం, వ్యాయామం చేయాలి. ఏ విధమైన వ్యాయామం అవసరం అనేది పరిశోధకులు తేల్చవలసిన అవసరం యున్నది.

(11వ పేజీ తరువాయి)

వెలువరించిన మూడవ పుస్తకమే వానరుడు నరావతరణ' ఈ శీర్షికన గతంలో మహావిశ్వం_మనభూమి మరియు నిర్జీవం_జీవ పదార్థం అనే రెండు పుస్తకాలు వెలువడినవి ఈ రెంటిని ఐక్య ఉపాధ్యాయ పాఠకులకు పరిచయం చేశాము శాస్త్ర విజ్ఞానాన్ని ఒక క్రమపద్ధతిన సామాన్య పాఠకుల కొరకు చిన్నచిన్న పుస్తకాలుగా ప్రచురించటము ఎంతో సముచితమైన ప్రయత్నం.

ఈ మూడవ భాగంలో వానరాలనుండి ఆదిమానవుడు,ఆదిమానవుని నుండి ఆధునిక మానువుడు పరిణామం చెందిన క్రమం రేఖా మాత్రంగా చెప్పబడింది మనిషి ఎక్కడ నుండి వచ్చాడు? ఏలా అభివృద్ధి చెందాడు? అనే ప్రశ్నలకు అతిసులభ పద్ధతిలో వివరించబడివున్నది. క్రమ వికాస పరిణామాలు ద్వారా ప్రాథమిక జీవులు నుండి ఉన్నత జీవులు వాటినుండి మరింత ఉన్నత జీవులు అయిన కోతులు, వానరాలు నరవానరాలునుండి మానవులూ కొన్ని కోట్ల సంవత్సరాలు కాలంలో ఆవిర్భవించిన అంశములు సంక్షిప్తముగా వున్నా సదావగాహన కల్గిస్తాయి.

మానవ పరిణామ క్రమంలో శ్రమ నిర్వహించిన పాత్ర వివిధజంతువులలో మెదడు పరిణామం,మానవ మెదడు సంక్లిష్టత, చేతుల ఉపయోగాలు, వేట: నిప్పు, సంఘజీవనం, భాషాభివృద్ధి మత నమ్మకాలు, వ్యవసాయం, పశుపోషణ, గ్రామాలు, పట్టణాలు, మానవజాతి విస్తరణ మున్నగు పరిమిత విషయాలనైనా, సులభ గ్రాహ్యమైన భాషలో చక్కగా వివరించబడింది. అవసరమైన బొమ్మలు కూడా పొందుపరచబడినవి?

సామాన్య పాఠకులకు విజ్ఞాన శాస్త్ర జిజ్ఞాసను, ఈ చిరు గ్రంథం పెంపొందించగలదు. చిన్నారులకు మరింత అవసరము. ఉపాధ్యాయులకు శాస్త్రబోధనలో ఎంతో ఉపకరిస్తుంది. అందమైన ముఖచిత్రం చక్కని ముద్రణతో తొంభై పేజీలు గల నరావతరణ వెల కేవలం ఏడు రూపాయలు మాత్రమే వెంటనే తెప్పించుకోవండి.

ప్రజాశక్తి బుక్‌హౌస్, విజయవాడ-2

నియమ నిబంధనలు

'కుటుంబం' అనగా (FamilY Means....)

— శ్రీ ఆర్. శ్రీహరిరావు

ఉద్యోగుల ఉపాధ్యాయులకుచెందిన జనరల్ ప్రావిడెంట్ ఫండ్, టి ఎ. నిబంధనలు, పెన్షన్, గ్రాట్యుటీ మొదలగు వివిధ రకములయిన ప్రభుత్వ సేవా నిబంధనలలో 'కుటుంబము' అను పదము తరచుగా నిర్వచించబడి, ఉపయోగించబడుచున్నది. కనుక సదరు 'కుటుంబము' అను పదము ఆయా సందర్భములలో వివరించబడిన విధానమును పరిశీలించి కుటుంబసభ్యులను సక్రమముగా నమోదు పరచుటలేక నామినేట్ చేసుకొనవలసియుంటుంది. కనుక ఇందుకు సంబంధించిన వివరాలను పరిశీలిద్దాం.

1. జనరల్ ప్రావిడెంట్ ఫండ్ : (జి. పి. యఫ్.) నిబంధనలలో....

జి.పి ఎఫ్ నియమావళిలోని రూల్ నెం. 2 (1) (పి)లో పొందుపరచిన విధంగా 'కుటుంబము' అనగా :-

చందాదారుడు పురుషుడు అయినచో భార్య, సంతానము, చనిపోయిన కుమారుని భార్య మరియు సంతానము. (చందాదారుడు భార్యనుండి వేరుపడినట్లు నిరూపించబడిన సందర్భములో నిబంధనల మేరకు ఆమె కుటుంబ సభ్యురాలుగా పరిగణింపబడదు) రూల్ నెం 2 (II) ప్రకారం చందాదారు స్త్రీ అయినచో భర్త మరియు చందాదారురాలి సంతానము, చనిపోయిన కుమారుని భార్య మరియు సంతానము.

చందాదారురాలు తన భర్తను కుటుంబ సభ్యునిగా తొలగించవలసినదిగా తెల్పుచూ వ్రాతపూర్వకముగా 'ఎకౌంట్స్ అధికారి'కి వ్రాసి ఇచ్చిన సందర్భములో 'భర్త' కుటుంబ సభ్యునిగా పరిగణింపబడదు.

గమనిక : కుటుంబమును కలిగియున్న సందర్భములో యితరులను నామినేట్ చేసిననూ చెల్లనేరదు.

కుటుంబమును కలిగియున్న సందర్భములో ఈ క్రింది వారు కుటుంబ సభ్యులుగా పరిగణింపబడరు.

1. చట్టపరంగా మేజరయిన కుమారులు.
2. చట్టపరంగా మేజరయి చనిపోయినకుమారుని సంతానం
3. భర్త జీవించియున్న వివాహిత కుమార్తెలు.
4. కుమారుని యొక్క, భర్త జీవించియున్న వివాహిత కుమార్తెలు.

'సంతానము అనగా ధర్మబద్ధమైన సంతానము. దత్త కుమారుడు సహజ కుమారుని హోదాకు సిరపరచబడినట్లు చట్టబద్ధంగా గుర్తింపబడినచో 'కుమారుని'గానే పరిగణింపబడును.

ఒకవ్యక్తియొక్క కుమారుని వేరొక వ్యక్తికి చట్టబద్ధంగా దత్తత ఇవ్వబడిన సందర్భములో పూర్వపు వ్యక్తియొక్క కుమారునిగా పరిగణింపబడడు.

ఆధారపడినవారు (Dependents) అనగా :

ఈ నిబంధనలలో ఆధారపడినవారు అనగా ప్రావిడెంట్ ఫండ్ యాక్ట్ 1925 సెక్షన్ 2 (సి) ప్రకారం — భార్య/భర్త/తల్లిదండ్రులు/సంతానం / మైనరు సోదరుడు / అవివాహిత సోదరి/ చనిపోయిన కుమారుని భార్య మరియు సంతానము/తండ్రిలేని సందర్భములో తాత,అవ్వగారలు (Parental Grand Parents).

2. ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ : (టి.పి.ఎఫ్.) నియమావళిలో....

నిబంధన 14 ప్రకారం చందాదారుడు ఖాతా ప్రారంభించిన తదుపరి చనిపోయిన సందర్భములో చెల్లించవలసిన కుటుంబ సభ్యుల వివరములు.

భార్య, కుమారులు, కుమార్తెలు కలిగియున్నచో డిక్లరేషన్లో తెలుపబడిన విధముగ టి పి. ఎఫ్. నిధి భాగములు చెల్లించబడును. డిక్లరేషన్‌లో సదరు వివరములు నమోదు పరచని సందర్భములో ఈ క్రిందివిధమున సమాన భాగములుగ చెల్లించబడును.

1) భార్య, మైనరు కుమారులు, అవివాహిత కుమార్తెలు -

2) పైన తెలిపిన వారు లేని సందర్భములో మేజరు కుమారులు, వివాహిత కుమార్తెలు -

3) పైన తెలిపినవారు లేని సందర్భములో డిక్లరేషనులో పొందుపరచబడిన వ్యక్తులు.

గమనిక : కుటుంబమును కలిగియున్న సందర్భములో ఇతరులను 'నియామకము' చేసినను చెల్లనేరదు.

3. ప్రయాణ భత్యపు నిబంధనలలో.... (టి. ఎ. రూల్సు) :-

టి. ఎ. నియమావళి రూల్ నెం 2 (బి) (iii) ప్రకారం 'కుటుంబము' అనగా :- 1. భార్య/భర్త 2 సంతానము 3 దత్త కుమారుడు 4. సవతి పిల్లలు 5 భర్త సంరక్షణలో లేని వివాహిత కుమార్తెలు 6. వితంతువులైన కుమార్తెలు 7. తల్లిదండ్రులు.

ప్రభుత్వోద్యోగినితో నివసించుచూ ఆమెపై పూర్తిగా ఆధారపడినట్లయితే తప్ప ఆమె భర్త టి ఎ. చెల్లింపునకు అర్హుడుకాదు. వివాహిత కుమార్తె, భర్త సంరక్షణలో చేరిన తదుపరి టి. ఎ. చెల్లింపునకు అర్హురాలు కాదు.

నాన్‌గజిటెడ్ ప్రభుత్వోద్యోగి కుటుంబమునందు అతనిపై పూర్తిగా ఆధారపడిన తల్లిదండ్రులుకూడా కుటుంబ సభ్యులుగా పరిగణించబడుదురు.

గమనిక : దత్తకుమారులు, తమ్ముళ్ళు, చెల్లెండ్రు కుటుంబ సభ్యులుగా అంగీకరించబడరు.

4. పెన్షన్ నిబంధనలలో ....

పెన్షన్ రూల్స్ 1980 తాలూకు రూల్ నెం. 50. ఉపనియ

మము 12 (బి) యందు తెలుపబడిన ప్రకారం 'కుటుంబము' అనగా —

(i) పురుషోద్యోగి అయిన సందర్భములో భార్యయును, స్త్రీ ఉద్యోగిని అయిన సందర్భంలో భర్తయును— (సదరు ఉద్యోగి వివాహము పదవీ విరమణకు ముందే జరిగియుండాలి)

నోట్ : 1. న్యాయపరముగ వేరుపడినప్పటికి భార్య/భర్త కూడా భార్యా, భర్తలుగ పరిగణింపబడుదురు.

నోట్ : 2. నియామకపు అధికారిచే నిర్ణయించబడి, వ్రాత పూర్వకముగ నమోదు పరచబడినపుడు న్యాయపరముగ వేరుపడి చనిపోయిన ప్రభుత్వోద్యోగినియొక్క బిడ్డ లేక బిడ్డలు, న్యాయపరముగ వేరుపడిన భర్తకు బదులుగా కుటుంబ పెన్షన్‌కు అర్హత కలిగియుందురు. సదరు భర్త కుటుంబ నిర్వచన పరిధిలోనికి రానేరాడు.

(ii) 25 సం. వయసు నిండని కుమారులు మరియు 25 సం. వయసు నిండని అవివాహిత కుమార్తెలు, పదవీ విరమణ లోపుగా దత్తత చేసుకొనబడిన దత్త కుమారుడు, దత్త కుమార్తె.

కుటుంబ పెన్షన్ చెల్లింపు

1. భర్త/భార్య మరణించువరకు లేక పునర్వివాహము చేసుకొనువరకూ,

2. కుమారులైన 25 సం॥ వయస్సు వచ్చునంతవరకూ,

3. అవివాహిత కుమార్తెలైన 25 సం॥ వయసు వచ్చునంతవరకూ లేక వివాహము జరుగువరకూ, ఏది ముందైన ఆ ప్రకారం

4. చట్టము అనుమతింపబడుటచే ఒకరికి మించిన భార్యలున్నచో వారికి లేక వారి మైనరు బిడ్డకు సమానముగ పంచబడును.

పై నిబంధన ప్రకారం మినహా, కుటుంబ పెన్షన్ ఏక కాలంలో ఒకరికి మించి ఇవ్వబడదు. మైనరు కుమారులున్న యెడల అవివాహిత కుమార్తెలకు కుటుంబ పెన్షన్‌కు అర్హతలేదు. ('పెన్షన్ సర్వస్వము' అధ్యాపకదర్శిని - 4 వ భాగం)

5. గ్రాట్యుటీ నియమాలకు చెంది....

పెన్షన్ రూల్స్ 1980 రూల్ నెం. 46(5)లో తెలుపబడిన ప్రకారం గ్రాట్యుటి చెల్లింపునకు 'కుటుంబము' అనగా___

1. పురుషఉద్యోగి అయినసందర్భములో భార్య/భార్యలు,
2. ఉద్యోగిని అయిన సందర్భములో భర్త,
3. (1) కుమారులు, సవతికుమారులు, (2) తండ్రి మరణానంతరము జన్మించిన కుమారులు, దత్తకుమారులు,
4. అవివాహిత కుమార్తెలు, సవతి కుమార్తె, దత్తకుమార్తె.
5. వితంతువులైన కుమార్తెలు, సవతి కుమార్తెలు, దత్త కుమార్తె,
6. తండ్రి/దత్త తండ్రి,
7. తల్లి/దత్త తల్లి,
8. 18 సం॥ వయసు లోపుగల సోదరులు,మారుసోదరులు,
9. అవివాహిత సోదరీలు, వితంతు సోదరీలు, మారు సోదరీలు,
10. వివాహిత కుమార్తెలు,
11. చనిపోయిన కుమారుని సంతానము,

నామినేషన్ చేయని సందర్భములో పై తెలుపబడిన 1 నుండి 4 వరకూ గల పరిచ్ఛేదములలో తెలుపబడిన వారందరికి సమానముగనూ, పై తెలుపబడిన వారు లేనిచో 5 నుండి 11 వరకూ గల పరిచ్ఛేదములలో తెలుపబడిన వారికి సమానముగనూ గ్రాట్యుటీ మొత్తము చెల్లించబడును.

గమనిక : కుటుంబము కలిగియున్న సందర్భములో ఇతరులను నామినేట్ చేసినను చెల్లనేరదు (అధ్యాపకదర్శిని 4వ భాగం)

1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ - నిబంధన 49 ప్రకారం ఉద్యోగి నియామకము జరిగిన తదుపరి గ్రాట్యుటి మొత్తమును సదరు ఉద్యోగికి చెల్లింపునకు వచ్చులోగా మరణించినచో సదరు మొత్తమును చెల్లించుటకుగాను పై తెలిపిన ప్రకారం కుటుంబ సభ్యులను నామినేట్ చేయవలసి ఉంటుంది.

6. సామూహిక భీమా పథకంలో....

గ్రూప్ ఇన్స్యూరెన్స్ తాలూకు ప్రధాన ఉత్తర్వు జి. ఓ. యం. ఎస్ నెం 293. తేదీ 8-10-84 యొక్క అనుబంధము పేరా- 17 నందలి సబ్ పేరా-2 మరియు నియమము 17-A ప్రకారము కుటుంబము అనగా___

1. 'జనరల్ ప్రావిడెంట్ ఫండ్' నిబంధనలలో నిర్వచింపబడిన ప్రకారం వర్తించును. కుటుంబమును కలిగియున్నపుడు ఇతరుల నియామకము చేయరాదు.

2. నామినేషన్ చేయు సమయమున 'కుటుంబము'ను కలిగియుండని కారణంగా కుటుంబ సభ్యులుకాక ఇతరులను నామినేట్ చేసినను, కుటుంబమును పొందిన తదుపరి సదరు నామినేషన్ దానంతటదే విలువ కోల్పోవును. అటువంటి సభ్యుడు కుటుంబమును పొందిన తదుపరి రెండు మాసములలోగా నిర్ణీత కుటుంబసభ్యుల కనుకూలముగ సరిక్రొత్త 'నియమనము' చేయవలసి ఉంటుంది

(జి ఓ 284 ఆర్థిక మరియు ప్రణాళికశాఖ తే. 9-8-85)

3. వివాహానంతరం కుటుంబ సభ్యులకనుకూలముగ నియామకము చేయకుండ వదలివేసిన సందర్భములోను లేక చేయబడిన నామినేషన్ చెల్లింపదగిన పథకం మొత్తములో కొంతభాగమునకు మాత్రమే చెందియున్న యెడల ఆయా సందర్భానుసారము పూర్తి మొత్తముగాని లేక నియామకము చేయబడిన వ్యక్తికి చెందని మొత్తముగాని అతని కుటుంబ సభ్యులకు సమాన భాగములుగ చెల్లింపునకు వచ్చును.

క్రింద తెలుపబడిన వారికి ఎటువంటి భాగము చెల్లింపబడదు.

(I) యుక్తవయసు వచ్చిన కుమారులు,

(II) చనిపోయిన కుమారునియొక్క యుక్తవయసు వచ్చిన కుమారులు,

(III) భర్తలు జీవించియున్న వివాహిత కుమార్తెలు,

(IV) చనిపోయిన కుమారుని యొక్క భర్తలు జీవించియున్న వివాహిత కుమార్తెలు,

పై తెలిపిన వారు మినహా ఏ కుటుంబ సభ్యుడైనా—

పై క్లాజు (I) నియమమునకు మినహాయింపు పొందిన, చందాదారుని చనిపోయిన కుమారుడు తను జీవించియుండగా పొందదగు భాగమును అతని భార్య మరియు సంతానమునకు సమాన భాగములుగ చెల్లింపబడును.

(జి ఓ. 284 ఆర్థిక మరియు ప్రణాళికశాఖ తే. 9-8-85)

7. ఎయిడెడ్ ఉపాధ్యాయుల సామూహిక భీమా పథకంలో....

ప్రభుత్వ ఉత్తర్వు జి ఓ. యం. ఎస్. నెం. 315 తే. 22-7-86 తాలూకు అనుబంధము పేరా-15 సందలి సబ్ పేరా-2లో తెలుపబడిన మేరకు 'కుటుంబము' అనగా జనరల్ ప్రావిడెంట్ ఫండ్ నిబంధనలలో తెలుపబడిన ప్రకారం వర్తించును.

8 సెలవు ప్రయాణ రాయితి(ఎల్ టి సి)సందర్భంగా

లీవ్ ట్రావెల్ కన్‌సెషన్ సందర్భంగా ప్రధాన ప్రభుత్వ ఉత్తర్వు జి ఓ యం ఎస్ నెం 15 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ 17-1-73 తాలూకు నియమము-7లో తెలిపిన విధంగా 'కుటుంబం' అనగా ప్రయాణభత్యం నిబంధనలు (టి ఎ రూల్సు)లో నిర్వచింప బడిన కుటుంబమే.

ఉద్యోగి అతని భార్య ఇరువురూ ప్రభుత్వ ఉద్యోగులయిన సందర్భంలో వారు కలసిగాని లేక విడివిడిగాగాని ఎల్ టి సి వాడుకొనవచ్చును. కలిసివాడుకొను సందర్భంలో ఒకరు మాత్రమే ఎల్ టి సి వినియోగించుకొనాలి. వారి కుటుంబసభ్యులు ఒక బ్లాక్ పీరియడులో ఒకసారిమాత్రం ఈ సౌకర్యానికి అర్హులు.

(అధ్యాపకదర్శిని - 2వ భాగం)

9 కుటుంబ సంక్షేమనిధి పథకంలో (ఎఫ్ బి ఎఫ్)

ఫ్యామిలీ బెనిఫిట్ ఫండ్ తాలూకు ప్రధాన ప్రభుత్వ ఉత్తర్వు జి ఓ యం ఎస్ నెం 307 ఆర్థికశాఖ తేది 9-11-74 తాలూకు అనుబంధములోని పేరా 9 ప్రకారం 'కుటుంబము' అనగా—

భార్య/భర్త/కుమారులు/అవివాహితులైన లేక విధవరాండ్రైన కుమార్తెలు/మారుపిల్లలు/దత్తకుమారుడు/18 సంవత్సరముల లోపు వయసుగల సోదరులు/అవివాహితులైన మరియు విధవరాండ్రైన సోదరీలు (సవతి సోదర సోదరీలతో కలసి) వివాహిత కుమార్తెలు/చనిపోయిన కుమారుని సంతానము-పై వరుసలో తెలిపిన ప్రకారం ప్రాధాన్యతాక్రమం వర్తింపజేయబడింది.

(అధ్యాపకదర్శిని-3 వ భాగం)

10 బదిలీల సందర్భంగా

జి ఓ యం ఎస్ నెం 262 పం రా డిపార్టు తేది 21-4-87 రూల్ నెం. 8 సబ్‌రూలు (జె) ప్రకారం రక్షణ శాఖ ఉద్యోగుల కుటుంబసభ్యులైన ఉపాధ్యాయులకు కల్పించబడిన మినహాయింపులు రద్దుచేయబడి ట్రిబ్యునల్ అభిప్రాయము మేరకు మరలా స్వంత డివిజనులో ఉంచుటకు వీలుగా జి ఓ యం ఎస్ నెం 717 పం రాజ్ తేది : 15-12-87 ప్రకారం ప్రతిస్థాపించబడింది. ఈ సందర్భంగా కుటుంబము అనగా—

తల్లిదండ్రులు, సోదరులు, అవివాహిత సోదరీలు, కుమారులు, మరియు కుమార్తెలు 'కుటుంబము'గా పరిగణింపబడును.

11. కాంపెన్‌సేటరీ అలవెన్సు చెల్లింపు సందర్భంగా

పం రూ 44-(4ఎ) నోట్ 2లో తెలుపబడిన ప్రకారం కాంపెన్‌సేటరీ అలవెన్సు చెల్లింపు సందర్భంగా ఉద్యోగికలవులో నున్నపుడు లేక బదిలీసందర్భంగా సదరు స్టేషనులో అతను లేక అతని కుటుంబము నివాసము కొనసాగించినపుడు అలవెన్సు క్లెయించేసిన సందర్భంలో 'కుటుంబము' అనగా— పురుషోద్యోగి అయిన సందర్భంలో భార్య మరియు సంతానము అతనితో నివసించుచూ లేక అతనిపై పూర్తిగా ఆధారపడిన దత్తకుమారుడు, కుటుంబసభ్యులుగా పరిగణింపబడుదురు. స్త్రీ ఉద్యోగి అయిన సందర్భములో ఆమెపై ఆధారపడని భర్త కుటుంబ సభ్యులలో చేర్చబడదు. వివాహిత కుమార్తె తన భర్త సంరక్షణలో ఉంచబడునంతవరకూ కుటుంబ సభ్యురాలిగా పరిగణింపబడును.

(జి.ఓ. 127 ఆర్థిక, తేది 20-3-76)

12. తక్షణ కర్తవ్యం :

1. ఉద్యోగి గ్రూప్ ఇన్సూరెన్సు పథకము తాలూకు నామినేషన్ ఫారం సంబంధిత కార్యాలయమునకు చేరిన తదుపరి కార్యాలయాధికారి దానిపై 'కౌంటర్‌సైన్' (ధృవీకరణ సంతకము) చేసి సేవా పుస్తకము నందు అంటించి నామినేషన్ ముట్టినట్లు నమోదు పరచాల్సి వుంటుంది.

గమనిక : మీమీ సేవా పుస్తకములందు సదరు నామినేషన్ అంటించబడి ఎంట్రీచేయబడిందో లేదో ఇప్పుడైనా పరిశీలించండి.

2. టి.పి.ఎఫ్, జి పి.ఎఫ్ వగైరాల మార్పులు, చేర్పులు గురించి నిర్లక్ష్యం చేయక వెంటనే సక్రమంగా దరఖాస్తుచేయండి.

3. గ్రాట్యుటీ చెల్లింపుకుగాను నామినేషన్ ఫారం పెన్షన్ రూల్ 49(1)లో తెలుపబడిన మేరకు వెంటనే పంపండి

4 కుటుంబ పెన్షన్‌కు నామినేషన్ పంపనవసరం లేదు.

కుటుంబానికి రక్షణ

ఉద్యోగి తన తదనంతరం నామినేషన్ చేయని కారణంగా కుటుంబ సభ్యుల్ని సమస్యలవలయంలో చిక్కుకొనకుండా సకాలంలో సక్రమంగా నామినేషన్ మార్పులు/చేర్పులు కార్యక్రమం చేపట్టాల్సిన అవసరం వుంది. ఉద్యోగి తన కుటుంబానికి యీ రక్షణ కల్పించడం తప్పనిసరి బాధ్యతగా భావించాలి.

చెవి గురించి జాగ్రత్తలు

—డా॥ బ్రహ్మారెడ్డి

పైకి ఏమీ కన్పడదు "చెవిలో నొప్పిసార్ అందుకని హోంవర్కు చేయలేదు" అంటాడు పిల్లవాడు. "వెధవా నాటకాలేసావా" అని వీపు వగలగొడాము. చెవి నొప్పితోపాటు, వీపు నొప్పికూడా తోడయ్యే అవకాశం కల్పిస్తామన్నమాట.

కొంతమంది పిల్లలకు ఎప్పుడూ చెవిలో చీము కారుతూ ఉంటుంది. ఆ చీమువలన వెలుపలి చెవి దగ్గర పుండు కూడా పడే అవకాశం ఉన్నది. పిల్లల్లో వచ్చే కొన్ని సమస్యలు చూద్దాము ఇప్పుడు.

చెవిలో చీము

చెవిలో చీము కారుతుండేప్పుడు, ముందెప్పుడయినా చెవిలో తీవ్రమయిన నొప్పి, జ్వరం వచ్చాయేమో అని అడగాలి. మధ్య చెవిలో చీము చేరే ఈ జబ్బును "ఏ. ఎస్. ఓ.యం" (ASOM) అంటారు. కర్ణభేరికి రంధ్రం పడి చీము బయటికి కారగానే నొప్పి తగ్గిపోతుంది. దీన్ని యిలాగే వదిలితే అప్పుడప్పుడూ తగ్గినట్లు అన్పించినా, చీముకారే కార్యక్రమం మొత్తంమీద కొనసాగుతూనే ఉంటుంది. దీన్ని "సి యస్.ఓ.యం" (CSOM) అని అంటారు. చెవిలో చీము కారుతున్నా పట్టించుకోనకుండా తిరిగే పిల్లలకు అలాగే వైద్యం చేయకుండా ఉంటే కొంతకాలానికి చెవుడు వస్తుంది.

ఏం చేయాలి ?

చీము వచ్చగా వస్తూంటే క్రిమి సంహారక ఏంటిబయాటిక్ మందులు వాడాలి.

"కోట్రైమాక్స్ జోల్" సింగిల్ స్ట్రెంగ్ మాత్రలు 5_12 సం॥ పిల్లలకు ఉదయం ఒకటి - రాత్రి ఒకటి వాడాలి. (ఉదా॥ "సెప్ట్రాన్", "బాక్ట్రిం", "స్టాన్", "కో సల్ఫ" మొ॥.)

లేదా

'ఏంపిసిలిన్' 25 మి॥గ్రా॥ మాత్ర 5_12 సం॥ పిల్లలకు రోజుకు నాలుగు, 6 గం॥ల వ్యవధిలో యివ్వాలి.

5 సం॥ లోపు పిల్లలకు పై మందులు సగం డోసులో యివ్వాలి.

- 'నియోస్పోరిన్'
  'క్లోరోమైసెటిన్'
  'సైటోసిన్'

వీటిలో ఏదో ఒక చుక్కలమందు చీము కారుతున్న చెవిలో 10 _ 15 చుక్కల చొప్పున వేసి దూది పెట్టాలి. రోజుకు 2 _ 3 సార్లుగా రెండు మూడు వారాల వరకూ చూడాలి అప్పటికి ప్రయోజనం లేకపోతే చెవిడాక్టరు సలహా తీసుకోవాలి. మరీ మొండి రోగాలయితే ఆపరేషన్‌తో బాగుచేస్తారు.

చెవిలో గుబిలి

చెవిలో మామూలుగానే చింతపండు రంగులో గుబిలి తయారవుతుంది. చెవిలోపలి సున్నితమైన పొరను రక్షించటానికి ఉపయోగపడుతుందది. ఎక్కువగా తయారయిన గుబిలి దానంతటదే పడిపోతుంది. ఒక్కోసారి గడ్డగట్టి, ఎండిపోతే చెవి వినపడక పోవడం, నొప్పి, చెవినిండుగా ఉన్నట్లనిపించటం సంభవిస్తాయి.

ఇలాంటప్పుడు కాచి చల్లార్చిన ఆముదంగాని గ్లిజరిన్‌గాని 2_3 చుక్కలు ఆ చెవిలో వేసి దూది పెట్టాలి. వారానికి రెండు సార్లు వేసి చూడండి. గుబిలి మెత్తబడి దానంతటదే బయటపడే అవకాశముంది. మరీ రాకుండా ఉంటే చెవి డాక్టరు 'సిరంజింగ్' అనే పద్ధతిద్వారా సునాయాసంగా తీసేస్తారు. అంతేగాని మీరు చెవిలో పుల్లలు పెట్టడం, చెవిలో పురుగులుతీసే "స్పెషలిస్టుల"కు చెవిని అప్పగించడం ప్రమాదకరం.

చెవిలో బలపం ముక్కలు

చెవిలో బలపం ముక్కలు, వేరుసెనగ విత్తనాలు, సెనగ విత్తనాలు చింతపిక్కలు, లాఘవంగా యిరికించుకొంటారు పిల్లలు చెవిలోని చెమ్మకు విత్తనాలు నాని, ఉబ్బి బయటకు రావడం మరీ కష్టం అవుతుంది. వీటిని తీయటానికి మనం చేసే ప్రయత్నాలు చెవిని మరింత నష్టపర్చటానికే దారితీసాయి. 'సిరంజింగ్' అనే పద్ధతిద్వారా తీసారు డాక్టరు. ఆ పద్ధతిలో రాకపోతే "ఇయర్ లూప్" అనే సాధనంతో పిల్లవానికి మత్తిచ్చి తీస్తారు.

చెవిగురించి జాగ్రత్తలు

— సాధారణంగా ఆడపిల్లలకు చెవికి రంధ్రాలు పెడ్తారు. రింగులు, కమ్మలు, రకరకాల ఆకారాలు కలిగిన ఆభరణాలు అందం కోసమని పెట్టుకోవల్సిందేకాని ఆరోగ్యంకోసం అవసరంలేదు. ఆ ఆభరణాలు మరీ బరువుంటే ఆ రంధ్రాలు సాగి, సాగి తర్వాత ప్లాస్టిక్ సర్జరీ చేసి తిరిగి రంధ్రాలను చిన్నవిగా మార్చాల్సి ఉంటుంది. మరింతగా ఉన్న సూదులతో, ముల్లులతో రంధ్రం పెడితే గాయం చీము పడుతుంది. 'వేడిచేసిన' సూదితోనే రంధ్రం పెట్టాలి.

— చెవిలో నూనె, సారాయి, పసరు పోయరాదు. గుబిలి తెడ్లు, పుల్లలు, కోడిఈకలు, టపలు కొనలు, దూది వగైరాలతో చెవిలోపల కెలకరాదు. చెవిలో నీళ్ళుపడితే పొడిగుడ్డతో శుభ్రంగా చుట్టూ తుడుచుకొంటే చాలు.

— నీళ్ళలో ఈదేటప్పుడు చెవిలోదూది పెట్టుకోవాలి. చెవిలోకి నీళ్లు పోకుండా చూసుకోవాలి. ఒకవేళపోతే వెంటనే చూసి తుడిచేయాలి.

— చెవిలో చీముకారేవారు ఈతకొట్టరాదు.

– చెవిలో దూరే ప్రమాదమున్న చిన్న వస్తువులను పిల్లలకు ఆడుకోటానికి ఇవ్వరాదు.

– ఎక్కువ శబ్దం వచ్చేచోట్ల పని చేసేవారు చెవికి ఆ శబ్దం సోకకుండా దొప్పలుపయోగించాలి.

డాక్టరుకెప్పుడు చూపాలి ?

– తరచుగా చెవినొప్పి, చీము కారటం.

– చెవి వెనుక ఎముకలు నొప్పి, వాపు.

– చెవుడు; పుట్టుకతో వచ్చే చెవుడు – మూగ.

– చెవిలో బలపాలు వగైరా వస్తువులుంచుకోవడం.

– చెవిలో 'గుయ్' మనే శబ్దం గంటలు, రోజుల తరబడి తగ్గకుండా ఉంటే.

– చెవిలోంచి రక్తం కారటం.

– చెవిలో చీము, నొప్పితో ప్రారంభమై ఫిట్సు, జ్వరం, పిల్లవాడు తెలివితప్పి పడిపోవటం.

మీ ప్రశ్నలు – మా సమాధానాలు

ప్రశ్న : మా అబ్బాయికి గొంతులో గళగలు (టాన్సిల్స్) ఉన్నాయి. ఆపరేషను తప్పనిసరిగా చేయించాలా ?

సుబ్బరామయ్య పి.

జవాబు : గొంతులో నాలుక మొదట్లో అటూ, ఇటూ రెండు టాన్సిల్స్ ఉంటాయి. వీటిలో రోగ క్రిములను ఎదుర్కొనే తెల్ల రక్త కణాలు పుష్కలంగా ఉండి, ద్వారపాలకుల్లా శరీరాన్ని కాపాడటానికి ఉద్దేశించబడ్డాయి. పిల్లల్లో మామూలుగానే పెద్ద సైజులో ఉంటాయి. వయస్సు పెరిగేకొద్దీ తగ్గుతాయి.

మరీ పెద్దసైజుండి గొంతులోంచి, చెవిలోకి ఉన్న ద్వారాన్ని మూసేస్తే చెవిలో చీముచేరే జబ్బు రావచ్చు. టాన్సిల్స్‌లో చీము చేరితే గొంతునొప్పి, జ్వరం, తర్వాత కీళ్ళ నొప్పులతో వచ్చే రుమాటిక్ జ్వరం, అపైన గుండెజబ్బులు రావచ్చు. ఈ స్థితికి చేరిన టాన్సిల్స్‌ను మాత్రమే తీసేయాలి. గొంతులో టాన్సిల్స్‌తో పాటు అడినాయిడ్స్ (కొయ్య కండలు) పెరిగితే రెండింటినీ ఒకే సారి తీసేస్తారు.

టాన్సిల్స్‌లో చీము చేరినా ఒకటికి, రెండుసార్లు యాంటిబయాటిక్స్ మందులు వాడి తగ్గుతుందేమో ప్రయత్నం చేయవచ్చు. ఆ ప్రయత్నాలు ఉపయోగపడక పోతేనే ఆపరేషను సంగతి ఆలోచించండి.

ప్రశ్నలు – సమాధానాలు

ప్రశ్న : నా వయస్సు 17 సం॥లు నాముఖంనిండా కురుపులు లేచి నల్లగా మచ్చలు పడ్డాయి. నివారణకు 'మెలాలైట్' (Melalite) వాడాను. మచ్చలు పోవడంలేదు. అలాగే కుడికన్ను పై రెప్ప మీద చివరన ఒక కురుపు అయింది. ఆ కురుపు కూడా అట్లాగే విరిచిపోయింది. ఏం చేయాలి? _బి.శ్రీలత, సిద్దిపేట.

సమాధానం : చర్మంమీద ఏర్పడే కొన్ని కురుపులు మానే క్రమంలో నల్లని మచ్చలు ఏర్పడుతాయి. కొన్ని నెలలు గడిచేటప్పటికి ఆ మచ్చలు క్రమేణాపోతాయి. మెలాలైట్‌లాంటి మందులు వాడటంవలన ఆ మచ్చలు పోక పోగా, ఆ మందు మామూలు చర్మంమీద పడితే చర్మానికున్న సహజమైన రంగుపోయి, తెల్లని మచ్చ ఏర్పడే ప్రమాదముంది ఈ మచ్చను వదిలించుకోటానికి యింకోమందు వాడాల్సివస్తుంది. కంటిరెప్ప చివరనున్న కురుపు కంటి డాక్టరుకు చూపిస్తే తీసేస్తారు.

యుక్త వయస్సులో ఉన్న ఆడపిల్లలకు ముఖ్యంగా ఇలాంటి సమస్యలు ఎదురయితే ఎక్కువ ఆందోళనకులోనవుతారు. ఆలోచన మంచిదేగాని, ఆందోళన మరికొన్ని చర్మవ్యాధులుతెచ్చి పెట్టినా ఆశ్చర్య పోనక్కరలేదు.

ప్రశ్న : ఏస్ప్రిన్ మందును నిషేధించారుకదా! దాన్ని వాడమని మీరు మీ వ్యాసాల్లో సలహాయిస్తున్నారేంటి? మీరే యిలా వ్రాస్తే ఎలా ? _కృష్ణమూర్తి, సంగారెడ్డి

సమాధానం : ఏస్ప్రిన్‌ను ఏదేశం ఇంతవరకూ నిషేధించలేదు మిత్రమా. గుండెజబ్బుల్లో, రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టకుండా ఉండేందుకు ఖరీదయిన మందులకంటే చాలచౌక అయిన ఏస్ప్రిన్ బాగా పనిచేస్తుందని కూడా కనుక్కున్నారు. అయితే 5 సం॥లలోపు పిల్లలకు వాడవద్దని, 12 సం॥లలోపు పిల్లలకు వాడేప్పుడు జాగ్రత్త వహించమని, పొట్టలో పుండు. గతంలో రక్తస్రావం రావటం, కడుపులో మంటవున్నవారు వాడవద్దనిమాత్రమే హెచ్చరిస్తున్నాము.

రక్తహీనత జబ్బు తెచ్చిపెట్టే గుణంగలిన "అనాల్జిన్"ను ఆస్ట్రేలియా, డెన్మార్క్, ఈజిప్టు, ఇజ్రాయిల్, ఇటలీ, మెక్సికో, నార్వే, పెరూ, ఫిలిప్పిన్స్, సౌదీఅరేబియా, స్వీడన్, అమెరికా, వెనిజులా, పశ్చిమ జర్మనీ, బ్రిటన్‌లు నిషేధించాయి మనదేశంలో మాత్రం నవాల్జిన్, అనాల్జిన్, బిడిపిఎల్, రొవాల్జిన్ వగైరాకంపెనీ నామధేయాలతో దొరుకుతూనేవుంది. రెండుపేర్లకు మీరు గందరగోళం పడిఉండవచ్చు ననుకుంటున్నాము.

అధికారుల ప్రశంసలందుకొన్న ఆశ్రమ పాఠశాల

రంపచోడవరం మండల మిమురుమిల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలను సాంఘిక సంక్షేమశాఖ కమీషనర్ శ్రీ చెంగప్ప, జిల్లా కలెక్టరు శ్రీ యస్. వి. హెచ్. శాస్త్రి, సూపరిడెంట్ ఆఫ్ పోలీసు శ్రీ డి. టి. నాయక్, ప్రాజెక్టు అధికారి శ్రీ పి. వి. రమేష్ జిల్లా గిరిజన సంక్షేమాధికారి శ్రీ యం. శ్రీనివాస ప్రసాద్ గారలు సందర్శించి పాఠశాల పనితీరును సమీక్షించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశమునందు పాల్గొని సందేశాలు యిచ్చారు. అంకిత భావంతో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. యస్. మూర్తి, యితర ఉపాధ్యాయుల కృషిని అభినందించారు.

ప్రాథమికోపాధ్యాయులకు ఓటింగు హక్కు యివ్వాలి

రాజ్య సభలో శ్రీ మోటూరు డిమాండ్

రాష్ట్రంలో శాసన మండళ్ళను ఏర్పాటు చేయడం లేదా తొలగించటానికి సంబంధించి మార్క్సిస్టు పార్టీ సూత్రబద్ధమైన వైఖరిని అనుసరిస్తున్నదని శ్రీ మోటూరు చెప్పారు. ఆయన ప్రసంగం ఇంకా యీ విధంగా సాగింది. రాష్ట్రాలలో రెండవ సభ వుండటాన్ని మేము వ్యతిరేకిస్తాము. రెండవ సభ అవసరం రాష్ట్రాలకు లేదు. రాష్ట్రాలకు సంబంధించినంత వరకు ప్రజాసీకానికి శాసనసభ పూర్తి ప్రాతినిధ్యాన్ని వహిస్తున్నది. శాసన మండలిలో వివిధ తరగతులకు ప్రాతినిధ్యం లభించడం లేదు. 'వివిధ తరగతులు' అని అంటున్నప్పుడు నేను ఉద్దేశిస్తున్నదేమిటి? ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఉపాధ్యాయుల నియోజక వర్గమున్నది. పట్టభద్రుల నియోజక వర్గమున్నది. స్థానిక సంస్థలకు కూడా ప్రాతినిధ్యమున్నది కాని లక్షలాది మంది పనిచేసే యితర వృత్తులు యింకా అనేకం ఉన్నాయి. శాసన మండలిలో యీ వృత్తులకు ఇంతమాత్రం ప్రాతినిధ్యం లేదు. కనుక రాష్ట్రాలలో రెండవ సభకు మేము వ్యతిరేకం.

శాసన మండళ్ళకు శాశ్వత ప్రతిపత్తి కల్పించాలని నా సహచరుడు శ్రీ హనుమంతప్ప చెప్పున్నారు అయితే రాజ్యాంగం అలా భావించటం లేదు. శాసన మండలిని ఏర్పాటు చేయడానికి లేదా రద్దు చేయటానికి శాసనసభకు హక్కు వున్నది. పూర్తి అధికారాన్ని రాష్ట్రాలు నిర్వహించాలని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. దీనితో పార్లమెంటుకు సంబంధం లేదు. ప్రస్తుతం దీనిని మనం ఆవశ్యకతగానే పరిగణిస్తున్నాము. శాసన సభ ఆమోదించిన దానిని అంగీకరించటం పార్లమెంటు విధి. సరిగ్గా యీ కారణం చేతనే దానికి శాశ్వత ప్రతిపత్తి యీయలేదు. రెండవ సభ అవసరమా కాదా అన్న విషయాన్ని పూర్తిగా రాష్ట్రాలకే వదిలి వేయాలి.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిపాదించినపుడు శాసనమండలి రద్దును మేము బలపరిచాము. శాసనమండలి రద్దును తెలుగుదేశం పార్టీ ప్రతిపాదించింది. అయితే యిది ఏ ఉద్దేశ్యంతో అన్న విషయంలోకి నేను పోదలుచుకోలేదు. ప్రస్తుతం శాసన మండలిని పునరుద్ధరించాలన్న కాంగ్రెస్ (ఐ) చర్యను వారు వ్యతిరేకిస్తున్నారు. కనుక వారు కూడా ఒక నిర్దుష్టమైన సూత్రానికి కట్టుబడి వున్నారు. వారుగట్టిగా నిలబడ్డారు. శాసన మండలిని వారు రద్దు చేశారు. మరలా దానిని పునరుద్ధరించాలన్నప్పుడు వ్యతిరేకించారు. ఈ మార్గంలో వారు మెతకగా లేరు. శాసనమండలి రద్దు తీర్మానానికి నేను మద్దతు తెలిపాను. ఆ సమయంలో నేను మండలి సభ్యునిగా వున్నాను. నేను దానిని బలపరిచాను. శాసన మండలి పునరుద్ధరణకు శాసన సభలోని మాపార్టీ సభ్యులు వ్యతిరేకించారు. కనుక యిదీ మా వైఖరి.

ఏది ఏమైనా విషయాలన్నీ యీ విధంగా వున్నప్పటికీ ఆమోదించవలసిన ఆవశ్యకత పార్లమెంటుకు వున్నదనే నేను చెప్పున్నాను. శాసనమండలి ఏర్పాటుకు శాసనసభలోని అత్యధిక సభ్యులు అనుగుణంగా వున్నప్పుడు సహజంగానే అది ఆమోదాన్ని పొందవలసి వుంటుంది. అయితే సూత్రరీత్యా మేము రాష్ట్రాలకు రెండవసభ వుండాలనటాన్ని వ్యతిరేకిస్తున్నాము జాతీయస్థాయిలో యిది మరోలా వుంటుంది. దీనికి ప్రాతినిధిక అవకాశవాదం కానే కాదు. రాజ్యసభ అంటే రాష్ట్రాల మండలి అన్న విషయం మాకు తెలుసు.

ప్రస్తుతం యిది (శాసన మండలి) పునరుజ్జీవనం పొందనున్నది. గతంలోని కొన్ని నిర్దిష్టమైన లోపాలను సరిదిద్దవలసి వున్నది ఎందుకంటే నియోజక వర్గాల పరిధి, అదేవిధంగా ఓటు హక్కుకు సంబంధించిన నిర్ణయాలు 30 ఏళ్ళనాటివి. గౌరవనీయులైన న్యాయశాఖ మంత్రి ప్రతిపాదించిన వీటిని యథాతథంగా ఆమోదించటం జరిగింది. ఇదొక్కటే కాదు. నాకు తెలిసినంత వరకు నియోజక వర్గాల పరిధి అసమానంగా వున్నది. ఉదాహరణకు ఉపాధ్యాయ నియోజక వర్గాన్ని తీసుకోవండి. ఒక జిల్లాలో ఒక ప్రతినిధి వుంటే నాలుగయిదు జిల్లాలకు కలిపి ఒక ప్రతినిధి వున్నారు. ఈ అసమానత ప్రస్తుతం రాష్ట్రంలో వ్యాపించి వున్నది. ఎందుకు యిదే పరిస్థితి తిరిగి పునరావృతం కావాలి? ఈ అసమానతను నిరోధించాలి. మొత్తం ఎనిమిది ఉపాధ్యాయ నియోజక వర్గాలలో కృష్ణాజిల్లాలో ఒక నియోజకవర్గమున్నది. కాగా కృష్ణా జిల్లా కన్నా రెట్టింపు ఓటర్లువున్న హైదరాబాదు నగరాన్ని, కొన్ని జిల్లాలను, హైదరాబాదు నగరంతో కలిపినప్పటికీ దానిని ఒకేఒక నియోజకవర్గంగా నిర్ణయించారు ఈ విధంగా అనేక అసమానతలు వున్నవి. వీటిని పరిశీలించవలసివున్నది. ఇందువలనే ఈ లోపాలను సరిదిద్దేటందుకు నేను సవరణను ప్రవేశపెట్టాను.

మరో విషయమేమంటే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటింగ్ హక్కులను తోసిపుచ్చారు. ప్రాథమిక విద్యకు మనమందరం అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నాము. ఉపాధ్యాయులలో 60 శాతం మంది ప్రాథమిక పాఠశాల స్థాయిలోని వారే. దురదృష్టవశాత్తూ రాజ్యాంగమే స్వయంగా వారికి ఓటు హక్కును నిరాకరించింది. ఉపాధ్యాయ నియోజకవర్గంలో వారు ఓటర్లుకారు కనుక యీ విషయాన్ని కూడా సరిదిద్దవలసివున్నది. ఈ మేరకు రాజ్యాంగసవరణ తీసుకురాకపోవటం నాకెంతో విచారంగావున్నది. ఈలోపాన్ని మనం సవరించగలిగితే ఉపాధ్యాయులందరికీ సమాన ఓటుహక్కులను చూడగలం. అప్పుడు ప్రాథమిక ఉపాధ్యాయులు ప్రాథమిక విద్యకూ ప్రాథమిక ఉపాధ్యాయులకూ మనం ప్రాథమికంగా కట్టుబడితే-తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోరు. ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఓటుచేసేవారు ఉన్నత విద్యా సంస్థలలో మూడేళ్ళ అనుభవాన్ని కలిగివుండాలని రాజ్యాంగంలోని 171

అధికరణం కోరుతున్నందువలన ప్రాథమిక ఉపాధ్యాయులకు సైతం ఓటుహక్కును కల్పించేటందుకై రాజ్యాంగ సవరణను తెచ్చే విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించగలదన్న హామీని న్యాయశాఖ మంత్రి యివ్వాలని నేను కోరుతున్నాను. రాజ్యాంగం ప్రకారం ఉన్నతస్థాయి నుంచి విశ్వవిద్యాలయస్థాయి వరకు గల ఉపాధ్యాయులు ఓటుహక్కు గలిగివుండగా ప్రాథమిక ఉపాధ్యాయులకు ఈ హక్కు నిరాకరింపబడింది. ఇందువలనే ఈ విషయాన్ని తీవ్రంగా ఆలోచించాల్సివుంది ఈ విషయంలో హామీ నివ్వవలసిందిగా న్యాయశాఖ మంత్రిని నేను కోరుతున్నాను. వారు (ప్రాథమిక ఉపాధ్యాయులు) ఓటుహక్కు కోసం ఆందోళన కు పూనుకుంటున్నారు. నా స్వరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో వారు ఆందోళనకు పూనుకొంటున్నారు. వారు ఈ విషయంపై ప్రధానమంత్రికి, హోంమంత్రికి, రాష్ట్రపతికి సైతం విజ్ఞప్తి చేసుకొన్నారు.

ప్రస్తుతం పోస్టుకార్డు ఆందోళన సాగుతున్నది. ప్రాథమిక ఉపాధ్యాయుల ఓటుహక్కును డిమాండ్‌చేస్తూ ప్రధానికి పోస్టు కార్డులువస్తున్నాయి. ఈ అన్నివిషయాలను పరిశీలనలోకి తీసుకొని యీ సమావేశాలలోనే తక్షణమే రాజ్యాంగ సవరణ తీసుకు వచ్చేలా న్యాయశాఖామంత్రి ప్రయత్నిస్తారని నేను ఆశిస్తున్నాను. దీనిని ఎన్నికల సంఘానికి వదిలివేసినట్లయితే అప్పుడు ఎన్నికల సంఘం ప్రతిపాదనపై ఆధారపడి మాత్రమే రాష్ట్రపతి నిర్ణయాలు తీసుకోవలసివుంటుంది. ఇది జరగకముందే రాజ్యాంగానికి సవరణ తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి. తుఫాను బాధితులను ఆదుకోండి.

కార్యకర్తల కృషితో పాఠశాల అభివృద్ధి

రాయనగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్. మస్తాన్ అధ్యక్షులు,(యు.టి.యఫ్. గన్నవరం మండల శాఖ) మరియు సహోపాధ్యాయుల చొరవతో మండల ప్రజా పరిషత్, గ్రామపంచాయతీ స్థానిక ప్రజలు మొదలగువారి సహకారంతో పాఠశాల వరండా, కాంపౌండ్‌వాల్, మినీ వాటర్ టాంకు, ఫర్నిచరు, పరికరాలు మొదలగు వసతులుఏర్పరచు కోనగం పలువురి ప్రశంసలందుకొన్నది.

22-4-90 న గన్నవరం మండల ప్రజాపరిషత్ రాయనగర్ ప్రాథమిక పాఠశాల, చతుర్థ వార్షికోత్సవసభ గన్నవరం మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ కడియాల రాఘవరావు అధ్యక్షతన జరిగింది. సభలో స్థానిక శాసనసభ్యులు శ్రీ ముసునూరి రత్నబోస్, గన్నవరం సర్పంచ్ శ్రీ జా పి వెంకటేశ్వరరావు, యు.టి.యఫ్ రాష్ట్ర నాయకులు శ్రీ కోడూరు నారాయణరావు, రాష్ట్ర అవార్డు గ్రహీత శ్రీ కె. జనార్ధనరావు స్థానిక లయన్స్‌క్లబ్ సభ్యులు శ్రీ వల్లూరి ప్రభాకరచౌదరి తదితరులు ప్రసంగిస్తూ పాఠశాల అభివృద్ధిని ప్రశంసించారు. ఇదే ఒరవడిలో మిగిలిన పాఠశాలలు కూడా కృషిచేయాలని సూచించారు.

ఆకుపచ్చ కార్డుల ఏరివేత ఉపాధ్యాయుల పనికాదు

అల్పాదాయ వర్గాల వారికి కిలో రెండు రూపాయల పథకం అమలుజరిపే ఆకుపచ్చ కార్డులు రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులను అవనికి నియమించి ప్రజలను ఇబ్బందులపాలు చేసున్నది. విజయవాడలో రెవెన్యూ అధికారులు, నగరపాలకసంస్థ మాత్రం ఉపాధ్యాయుల మీదపడి పేధించుకు తింటున్నారు.

ఆఘమేఘాలమీద ఉత్తర్వులు ఇచ్చి ఆకుపచ్చ కార్డులు ఏరి వేయమన్నారు. స్కూల్సు వుండగా కాదు ఈ పని అప్పగించింది; వేసవి సెలవులు యిచ్చిన తరువాత ఎక్కడా లేనిది మా నెత్తిమీద ఎందుకు పెట్టారు? అని ఉపాధ్యాయులు మొత్తుకున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జాతీయ ప్రాధాన్యత కలిగిన జనాభా సేకరణకు తప్ప మరే పనులకు ఉపాధ్యాయులను ఉపయోగించరాదని జి.వో. చూపించి జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, పురపాలక అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకుండాపోయింది.

వేసవి సెలవులేమిటి? మీరు 24 గంటలూ ఉద్యోగులే అని అధికారి అన్నారు. అయితే వారికి ఎరండు లీవు 30 రోజులు ఉపాధ్యాయులకు 6 రోజులు ఎందుకో తెలియదు.

విజయవాడలాంటి పట్టణంలో కార్డులు ఏరివేసి 'మేము బ్రతకలేము మహాప్రభో' అంటే 'పోలీసు రక్షణ యిస్తాము'నే అధికార్ల జవాబు. కార్డులు యిచ్చేది ఉద్యోగులు ఏరివేసేవాళ్ళు ఉపాధ్యాయులుగా చేయడంలోని అధికారుల ఉద్దేశం ఏమిటో తెలియదు.

విజయవాడ వచ్చిన రెవెన్యూమంత్రిగారికి విషయాన్ని విన్నవించుకుంటే, అసలు ఈ పని ఉపాధ్యాయులకు అప్పగించింది ఎవరని అధికారులను గద్దించి అడిగారు. విద్యాశాఖనుండి ఉత్తర్వులు లేనిదే వీరిని నియమించే అధికారం మనకెక్కడిదని ప్రశ్నించారు. ఈ విషయం హైద్రాబాదు వెళ్ళి చూస్తామని చెప్పారు.

కాని విజయవాడ మునిసిపాలిటీవారు ఉపాధ్యాయులు వెంటనే కార్డుల ఏరివేత కార్యక్రమం చేపట్టకపోతే జీతాలు నిలుపుదల చేస్తామని, సస్పెండు చేస్తామని, అరెస్టులు జరుగుతాయని బెదిరిస్తున్నారు.

పరీక్షాపత్రాలు దిద్ది సకాలంలో పరీక్ష ఫలితాలు ప్రకటించవలసిన ఉపాధ్యాయులను ఈ విధంగా ఒత్తిడి చేయటం, విజయవాడ లాంటి పట్టణంలో కార్డుల ఏరివేత కార్యక్రమం ఉపాధ్యాయులకు అప్పగించటం ప్రభుత్వం వెంటనే విరమించాలని యు.టి.యఫ్. అధ్యక్ష ప్రధానకార్యదర్శులు శ్రీ డి. రామిరెడ్డి, శ్రీ ఎ. వెంకటస్వామి పత్రికాప్రకటనలో తెలియజేశారు.

తుపాను బాధితులను ఆదుకోండి

కోస్తాజిల్లాలలో ప్రచండంగా వీచినతుపాను, ప్రళయనృత్యం చేసిన వరద వందలాది మందిని కబళించాయి. వేలాది ఇళ్ళు నేల మట్టమయ్యాయి. లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారు. కోట్లాది రూపాయల చేతికందినపంటలు సర్వనాశనం అయ్యింది. పశువులు, కోళ్ళు లక్షలాది చనిపోయినవి

ఈ విపత్కర పరిస్థితులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉదారంగా ముందుకువచ్చి యుద్ధప్రాతిపదికపై ప్రజలను ఆదుకోవాలి. కూలిన ఇళ్ళకు రు 1000 లు చొప్పున యివ్వాలి. తడిసిన ధాన్యాన్ని కొనుగోలుచెయ్యాలి. చనిపోయినవారి కుటుంబాలను ఆదుకోవాలి. రైతులకు విత్తనాలు, మందులు, పశువులను సరఫరా చేయాలి.



సభలు రాయబారాలు



ఈ సందర్భంగా అందరు ఉపాధ్యాయులు ముందుకువచ్చి తమవంతు కర్తవ్యంగా తుపాను సహాయ కార్యక్రమాలలో పాల్గొనాలి. ఒకరోజు వేతనాన్ని తుపాను బాధితుల సహాయకార్యక్రమాలకు విరాళంగా యివ్వాలని విజయవాడలో 12-5-90న జరిగిన యు.టి.యఫ్ సబ్ కమిటీ విజ్ఞప్తి చేసింది.

తుపాను ప్రాంతంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు విపరీతమైన కష్టనష్టాలకు గురయ్యారు సమస్తం కోల్పోయారు. వారికి ఒక నెల జీతం బోనస్‌గా, ఒకనెల జీతం అడ్వాన్సుగా ఇచ్చి ఆదుకోవాలని యు.టి.యఫ్ సబ్ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

సమావేశానికి శ్రీ డి. రామిరెడ్డి అధ్యక్షత వహించగా శ్రీ ఎ. వెంకటస్వామి రిపోర్టు ప్రవేశపెట్టారు. సభ్యులు తమ తమ జిల్లాల పరిస్థితులు వివరించారు తదనంతరం జిల్లాల నిర్మాణం గురించి, అకడమిక్ సెల్ విషయముల గురించి చర్చలు జరిపి తగు నిర్ణయాలు గైకొన్నారు.

ఒక్కరోజు జీతం విరాళంగా యివ్వండి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అనంతపురం జిల్లా శాఖ సబ్ కమిటీ సమావేశం 22-5-90 తేది ఉదయం 10 గంటలకు యు టి యఫ్ ఆఫీసులో శ్రీ పి యస్ ఖాన్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ వెంకటస్వామి హాజరయ్యారు. తుఫానుకు గురయిన కృష్ణాజిల్లాలో పర్యటించి వచ్చిన శ్రీ వెంకటస్వామి అక్కడి పరిస్థితులను వివరించిన పిమ్మట తుఫాను కారణంగా చనిపోయినవారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానించడమైనది ఈ మధ్య కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో తుపానువలన బాధితులైనవారికి సహాయపడడం బాధ్యతగా గుర్తించి ఉపాధ్యాయులందరు కనీసం ఒకరోజు జీతాన్ని విరాళంగా యివ్వాలని సమావేశం ఉపాధ్యాయులను కోరుతూ తీర్మానించింది. అంతర్జాతీయ విద్యా సంవత్సరంగా పరిగణింపబడిన ఈ సంవత్సరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వయోజన విద్యావ్యాప్తికి చేస్తున్న కృషిని దృష్టిలో వుంచుకొని, ఈ విషయంలో అందరికంటె ఉపాధ్యాయులపై వున్న గురుతర బాధ్యతను గుర్తించి కేంద్రప్రభుత్వం భారత జ్ఞాన విజ్ఞాన సమితి ద్వారా చేపడుతున్న కార్యక్రమాల్లోను, రాష్ట్రప్రభుత్వం చిత్తూరు, పశ్చిమగోదావరి, హైదరాబాద్ జిల్లాలలో చేపడుతున్న కార్యక్రమాల్లోను విరివిగా పాల్గొని వాటిని విజయవంతం చేయాలని సమావేశం ఉపాధ్యాయలోకాన్ని కోరింది.

ఉపాధ్యాయ సమస్యలపై యింతవరకు రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన చర్చల ఫలితాలను శ్రీ వెంకటస్వామి వివరించిన తరువాత, జిల్లాలో ఖాళీగావున్న సెకండరీగ్రేడు పోస్టులను స్పెషల్ టీచర్లచే భర్తీచేయాలని గత 8 సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న బి యిడి ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్టు సమస్యను వెంటనే పరిష్కరించి, 4,5 సంవత్సరాలుగా ఖాళీగావున్న దాదాపు 30 ప్రధానోపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని జిల్లా అభివృద్ధి అధికారి గారిని సమావేశం కోరుతూ తీర్మానించింది.

ప్రాథమికోపాధ్యాయులకు ఓటింగు హక్కుకై న్యాయశాఖమంత్రికి టెలిగ్రాములు

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు కౌన్సిల్సు ఏర్పాటు గురించి బిల్లు రాజ్యసభలో ప్రవేశపెట్టబడింది. దానిపై సభ్యులు తమ అభిప్రాయాలు వెల్లడించుచున్న సందర్భంగా యు టి యఫ్. కేంద్ర న్యాయశాఖ మంత్రికి టెలిగ్రాముల కార్యక్రమం జరుపాలని నిర్ణయించింది.

To
The Honourable Minister for Law,
Govt. Of India,
NEWDELHI - 100101.

Amend constitution suitably Extend Voting right to Primary School Teachers in the Teachers Constituencies for Legislative Council.

రాష్ట్రంలోని అన్ని జిల్లా మండల, పట్టణ శాఖలు అత్యంత ఉత్సాహంతో టెలిగ్రాముల కార్యక్రమంలో పాల్గొని వేయి టెలిగ్రాముల వరకు యిచ్చారు

రాజ్యసభలో జరిగిన చర్చకు జవాబు చెపుతూ కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ దినేష్ గోస్వామి ప్రాథమికోపాధ్యాయులకు ఓటింగుహక్కు కల్పించే విషయంలో రాష్ట్రాల అభిప్రాయం తెలుసుకుంటామని చెప్పారు మన కృషి కొంతవరకు నెరవేరింది.

రాజ్యసభలో కౌన్సిలుబిల్లు ఆమోదం పొందింది. లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టారు. దానితోపాటు మహిళల బిల్లుకూడా ప్రవేశపెట్టిన కారణంగాను, పార్లమెంటు చివరి రోజుల కారణంగాను, ఆగస్టు సమావేశాలకు వాయిదాపడింది.

యు.టి.యఫ్. మండలశాఖల నిర్మాణం

కావలి మండలిశాఖ: అధ్యక్షులు వై ఆశీర్వాదం ప్రధాన కార్యదర్శి యం సుబ్బారాయుడు ఉపాధ్యక్షులు ఎ వెంకయ్య, యస్ కోటేశ్వరరావు కార్యదర్శులు వి కృష్ణమరాజు, కె దేవా దానం.

దుత్తలూరు మండలశాఖ: అధ్యక్షులు బి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి విపి రత్నయ్య, ఉపాధ్యక్షులు బి అంకిరెడ్డి, కార్యదర్శి యన్ మాలకొండయ్య.

అంబాజీపేట మండలశాఖ: అధ్యక్షులు జి వేణునాదం, ప్రధాన కార్యదర్శి డి వి వి సత్యనారాయణరాజు, కార్యదర్శులు యన్ పురుషోత్తం, ఎ వి వి సత్యనారాయణ, కార్యదర్శులు కె గంగాధరరావు, జి వెంకటనారాయణ

కేతేపల్లి మండలశాఖ, అధ్యక్షులు జి నర్సింహారెడ్డి, ప్రధానకార్యదర్శి డి ఓం ప్రకాష్, ఉపాధ్యక్షులు యం మీనారెడ్డి, కార్యదర్శి యం ప్రభాకర్.

ఆత్మకూరు మండలశాఖ: అధ్యక్షులు యస్ యం డి అబ్దుల్ ఖాదర్, ప్రధానకార్యదర్శి వి జ్ఞానముని, ఉపాధ్యక్షులు యస్ మహబూబ్ కార్యదర్శి బి వెంకటేశ్వర్లు.

బోధన్ పట్టణశాఖ: అధ్యక్షులు కె పాండురంగారావు, ప్రధానకార్యదర్శి పి పురుషోత్తంరాజు, ఉపాధ్యక్షులు పి రామ కృష్ణయ్య, కార్యదర్శి పి నరసింహారెడ్డి.

ముత్తుకూరు మండలశాఖ: అధ్యక్షులు బి. మస్తానయ్య, ప్రధానకార్యదర్శి ఎ. నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు ఎస్. వెంకట రెడ్డి, కార్యదర్శి యం.వి. రమణయ్య

వేములపల్లి మండలశాఖ: అధ్యక్షులు జి గురవయ్య, ప్రధానకార్యదర్శి డి. మూర్తిరెడ్డి, ఉపాధ్యక్షులు పి.రామలింగయ్య, యస్. సత్యం, కార్యదర్శులు వి. సైదులు యస్. సంజీవరెడ్డి

చొప్పదండి మండలశాఖ: అధ్యక్షులు పి. దామోదరరెడ్డి, ప్రధానకార్యదర్శి కె హనుమంతరావు ఉపాధ్యక్షులు ఎస్. కృష్ణ స్వామి, కార్యదర్శి కె రాజమల్లయ్య

నర్సాపురం మండల శాఖ: అధ్యక్షులు ఎ. కృష్ణమూర్తి, ప్రధానకార్యదర్శి పిహెచ్ లక్ష్మణ ప్రభాకరరావు, ఉపాధ్యక్షులు ఎన్. ముకుందరావు కె వండికేశ్వరరావు, కార్యదర్శులు పిహెచ్. గంగారావు, కె గాబ్రియేలు

ఆకివీడు మండల శాఖ: అధ్యక్షులు యం. రంగరాజు, ప్రధాన కార్యదర్శి ఎల్ కె మోహనరావు, ఉపాధ్యక్షులు జి. రాధాకృష్ణమూర్తి, వి జె మాణిక్యాలరావు, కార్యదర్శులు వి సత్య నారాయణ, కె.ఆర్.కె మూర్తిరాజు.

జలదంకి మండలశాఖ: అధ్యక్షులు పిహెచ్. రమణారెడ్డి, ప్రధానకార్యదర్శి పి వి.యస్. శర్మ, ఉపాధ్యక్షులు యం. హజ రత్తయ్య, కార్యదర్శి పి. విద్యాసాగర్

కోడూరు మండల శాఖ: అధ్యక్షులు కె వి. దలపతిరావు, ప్రధాన కార్యదర్శి కె. సైమన్, ఉపాధ్యక్షులు డి. ప్రసాదరావు, కార్యదర్శి డి.వి. ఆచార్యులు

కృత్తివెన్ను మండలశాఖ: అధ్యక్షులు కె. కాంతయ్య, ప్రధానకార్యదర్శి యం. వి. సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు కె. అచ్యుతరామారెడ్డి, కార్యదర్శి కె. రాంబాబు

పామర్రు మండలశాఖ: అధ్యక్షులు పిహెచ్. శామ్యూల్, ప్రధానకార్యదర్శి వి. రాజబాబూరావు, ఉపాధ్యక్షులు కె ఆర్.కె. మూర్తి, కార్యదర్శి కె ఆనందవిశ్వమోహన్

నెల్లూరు మండల శాఖ: అధ్యక్షులు పి. సత్యం, ప్రధాన కార్యదర్శి పి. ప్రభాకరరావు, ఉపాధ్యక్షులు యన్. రమణయ్య, డి. శివకుమార్, కార్యదర్శులు పి. బాలసుబ్రహ్మణ్యం, యస్. మారుతి ప్రసాద్.

సింగరేణి సెక్టర్ శాఖ: అధ్యక్షులు పి.యస్. మూర్తి, ప్రధానకార్యదర్శి కె దేవేందర్, ఉపాధ్యక్షులు డి. భద్రయ్య, ఇ. శంకరయ్య, పి బి సత్యనారాయణ, కార్యదర్శులు డి.వి. నారా యణ, ఆర్. నారాయణగౌడ్.

అల్లవరం మండలశాఖ: అధ్యక్షులు వి వి యస్ గంగా ధరరావు, ప్రధాన కార్యదర్శి జి రామమూర్తి, ఉపాధ్యక్షులు పి హెచ్ రంగారావు, ఎ లక్ష్మీనారాయణ కార్యదర్శులు కె సత్యనారా యణాచార్యులు, పి హెచ్ సూర్యనారాయణ.

అనపర్తి మండల శాఖ: అధ్యక్షులు డి త్రినాధరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె శాతారావు: ఉపాధ్యక్షులు పి వీర్రెడ్డి, యం బసివిరెడ్డి; కార్యదర్శులు కె రాఘవరెడ్డి, పి. శ్రీనివాసరావు.

పెండ్లి కానుక

ఖమ్మం జిల్లా మధిర శ్రీ వాసిరెడ్డి ప్రతాప్ పద్మకుమారి ల వివాహ సందర్భంగా, వధూవరుల తలిదండ్రులు యు.టి.యఫ్. కు రూ. 200/- అందజేశారు. వివాహానికి శ్రీ మోతుకూరి వరహరి ఆచార్యత్వం వహించారు.

సంతాపం

స్వాతంత్ర్య సమరయోధుడు, కార్మిక కర్షక సంక్షేమం కొరకు విరామమెరుగక కృషిసల్పిన నిస్వార్థ ప్రజాసేవకులు మైలవరపు రామారావు పాలకోడేరు మండలం వేంద్ర గ్రామంలో మరణించారు. వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తున్నాం

శ్రీ యన్. జోసెఫ్ ప్రధానోపాధ్యాయులు జిల్లా ప్రజా పరిషత్ హైస్కూలు బ్రాహ్మణకోడూరు గుంటూరు జిల్లా 14-3-90 న గుండెపోటుతో మరణించిరి. వీరి మరణంపట్ల యు టి.యఫ్. పొన్నూరు మండలశాఖ తీవ్రసంతాపాన్ని వ్యక్తం చేసి వీరి కుటుంబానికి సానుభూతిని తెలిపింది.

సత్తెనపల్లి మండల యు టి. యఫ్. శాఖ అధ్యక్షులు శ్రీ కె. జోసఫ్ ఇటీవల గుండెపోటుతో మరణించిరి. వారికి మండల, జిల్లాశాఖలు సంతాపాన్ని ప్రకటించాయి.

యు. టి. యఫ్. మండల శాఖల నిర్మాణం

ఉండ్రాజవరం మండలశాఖ : సర్వశ్రీ అధ్యక్షులు శ్రీ యన్ రాజేంద్రప్రసాద్, ప్రధానకార్యదర్శి కె. సుబ్బారావు, ఉపాధ్యక్షులు యం. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, కె. సత్యానందం కార్యదర్శులు యన్. కుసుమకుమారి, వి. రాంబాబు.

బి. పోలవరం మండలశాఖ : అధ్యక్షులు డి. శ్రీరామయ్య ప్రధానకార్యదర్శి పి. కృష్ణంరాజు, ఉపాధ్యక్షులు కడలి సత్యనారాయణ, యం. బాలయోగి, కార్యదర్శులు కె.వి.వి. సత్యనారాయణ, బి. ప్రభాకరవర్మ

ఉప్పల గుప్తం మండలశాఖ : అధ్యక్షుడు టి. మల్లికార్జునరావు ప్రధాన కార్యదర్శి కె. వి. రామారావు, ఉపాధ్యక్షులు జి. కృష్ణమూర్తి, ఇ. గణపతిరావు కార్యదర్శులు జి. కార్నేలియస్, జే. వీరభద్రరావు.

దెందులూరు మండలశాఖ : అధ్యక్షులు యం. వెంకటాద్రి, ప్రధానకార్యదర్శి బి.వి. రమణమూర్తి, ఉపాధ్యక్షులు కె.వి.వి. సత్యన్నారాయణరాజు, యం. పాల్మన్‌రాజు, కార్యదర్శులు కె.వి. వి. యస్. ప్రసాద్, యన్. సాంబశివరావు.

క్రోసూరు మండలశాఖ : అధ్యక్షులు యు పి. సుబ్బారెడ్డి ప్రధానకార్యదర్శి కె. వెంకటస్వామి, ఉపాధ్యక్షులు పి రాధాకృష్ణమూర్తి, జి. మల్లికార్జునరావు కార్యదర్శులు బి. దేవదానయ్య యం. యన్. వి. యస్. యల్ యన్. శర్మ.

కావల్యాపురం మండలశాఖ : అధ్యక్షుడు బొన్నెకంటి వందనం, ప్రధానకార్యదర్శి పి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు టి.వి. సుబ్బారావు, కార్యదర్శి బి వెంకటసుబ్బయ్య.

నాదెండ్ల మండలశాఖ : అధ్యక్షులు బి అబ్రహాం, ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ సాహెబ్, ఉపాధ్యక్షులు పి కోటేశ్వరరావు, యల్. రంగనాయకులు, కార్యదర్శులు బి. వీరయ్య, టి. కృష్ణమూర్తి

చిలకలూరిపేట మండలశాఖ : అధ్యక్షులు వి. రత్తయ్య ప్రధానకార్యదర్శి పి. కోటయ్య ఉపాధ్యక్షులు యన్. తాండవకృష్ణ, జి. రవీంద్రబాబు, కార్యదర్శులు యం. పోలయ్య, పి యస్ కె భగవానులు.

పెంటపాడు మండలశాఖ : అధ్యక్షులు ఆర్. శ్రీరామమూర్తి ప్రధానకార్యదర్శి ఎ. శ్రీనివాసన్, ఉపాధ్యక్షులు ఎ. గణపతిరావు, జి. జె. శంకరరావు, కార్యదర్శులు జి. మురళీకృష్ణ, యం. సుబ్రహ్మణ్యం.

పెద్దాపురం మండలశాఖ : అధ్యక్షులు ఆర్. సూర్యనారాయణ ప్రధానకార్యదర్శి యన్. భద్రరావు ఉపాధ్యక్షులు యస్ యల్. యం. హుమార్, పి హెచ్. నిర్మలాదేవి, కార్యదర్శులు కె. అప్పారావు, కె. వెంకటేశ్వర్లు.

పెదకూరపాడు మండలశాఖ : అధ్యక్షుడు పి. ఫిలిప్ ప్రధాన కార్యదర్శి యం. వీరయ్య ఉపాధ్యక్షులు వి. బుచ్చయ్య, యన్. షంషుద్దీన్, కార్యదర్శులు కె. వెంకటేశ్వర్లు, పి శంకరరావు.

బందరు పట్టణశాఖ : అధ్యక్షులు జె మనోహర్ ప్రధాన కార్యదర్శి పి యం ఎ యం కె రాందేవ్ ఉపాధ్యక్షుయి యన్ సిద్దయ్య, టి జాన్సన్, యం నాగలింగశాస్త్రి, కార్యదర్శులు యం వి వెంకటేశ్వరరావు యల్ మోజెస్, కె పాల్.

గూడూరు మండలశాఖ : అధ్యక్షులు టి వి యల్ ఆచార్యులు ప్రధాన కార్యదర్శి యస్ సాంబశివరావు, ఉపాధ్యక్షులు కె రామదాసు, పి హెచ్ పోతరాజు కార్యదర్శులు వి జవహర్‌లాల్, శ్రీరాములు.

పెడన మండలశాఖ : అధ్యక్షులు యం వెంకటేశ్వరరావు ప్రదాన కార్యదర్శి కె యస్ రామారావు, ఉపాధ్యక్షులు అబ్దుల్ రషీద్, శ్రీమతి డి రాజకుమారి, కార్యదర్శులు జి ఎ ఆర్ బి వి శేఖర్, శ్రీమతి యం వి కస్తూరిబాయమ్మ

మచిలీపట్టణం మండలశాఖ : అధ్యక్షులు బి శివాజి, ప్రదాన కార్యదర్శి యం ఆరోగ్యస్వామి, ఉపాధ్యక్షులు ఆర్ అర్జునుడు, ఎ చంద్రశేఖరరావు, కార్యదర్శులు కె రామమోహనరావు, శ్రీమతి పి హెచ్ వి యస్ రమణమ్మ.

సింగరేణి మండలశాఖ : అధ్యక్షులు యస్ రామకృష్ణమాచారి ప్రధానకార్యదర్శి వి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కె జగన్ మోహన్‌బాబు, కార్యదర్శి డి వెంకయ్య.

మొగలూరు మండలశాఖ : అధ్యక్షులు ఎ. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆర్. నరసింహస్వామి, ఉపాధ్యక్షులు పొదిల కృష్ణమూర్తి, గుబ్బల లక్ష్మణరావు కార్యదర్శులు వై యఫ్. యన్. సైమన్స్, తుమ్మూరి వనమరాజు.

గురజాల మండలశాఖ : అధ్యక్షులు డి. రామసుబ్బారెడ్డి ప్రధాన కార్యదర్శి యం రామయ్య: ఉపాధ్యక్షులు యం. అంజనేయులు.

జగిత్యాల పట్టణశాఖ : అధ్యక్షులు కె సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి ఆర్ బెంజామన్, ఉపాధ్యక్షులు : హెచ్ యాదగిరిస్వామి, పి రాజలింగయ్య, కార్యదర్శులు నిస్సార్ అహమ్మద్, కె అశోక్‌కుమార్.

జగిత్యాల మండల శాఖ : అధ్యక్షులు ఎ లక్ష్మిరాజం ప్రధాన కార్యదర్శి ఆర్ నారాయణరెడ్డి; ఉపాధ్యక్షులు వి నారాయణరెడ్డి, కార్యదర్శి యం నారాయణ.

రామగుండం మండల శాఖ : అధ్యక్షులు ఎం. నారాయణ, ప్రధాన కార్యదర్శి జి. రాజయ్య, ఉపాధ్యక్షులు జి. చంద్రయ్య, కార్యదర్శి టి. జేమ్స్.

రామగుండం గోదావరి ఖని) పట్టణ శాఖ : అధ్యక్షులు యస్. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జి. వరహరి, ఉపాధ్య

షులు. జె. శ్రవణ్, టి.వి ఆర్.యల్. శాస్త్రి, కార్యదర్శులు డి. జగదీశ్వర్, పిహెచ్. మదనయ్య, మహిళా ప్రతినిధి శ్రీమతి పి. సుగుణాదేవి.

పెదపల్లి మండలశాఖ : అధ్యక్షులు యం.డి. హబిబుద్దీన్, ప్రధానకార్యదర్శి వి. దైవాధీనం, ఉపాధ్యక్షులు వి.ఎస్ కె.హెచ్ బాపురావు, డి. వెంకటమూర్తి కార్యదర్శులు యం, రాజేశం, జి. మరియమ్మ.

కరీంనగరం మండలశాఖ : అధ్యక్షులు వి. విద్యాసాగర్ రావు, ప్రధాన కార్యదర్శి జి పరశురాములు ఉపాధ్యక్షులు ఎ. నారాయణరెడ్డి, కార్యదర్శి యన్. సత్యనారాయణ.

తిమ్మాపూర్ మండలశాఖ : అధ్యక్షులు ఎస్. బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి కె. నీలకంఠం, ఉపాధ్యక్షులు పి. కృష్ణమూర్తి కార్యదర్శి సి. మల్లయ్య.

అమలాపురం పట్టణశాఖ : అధక్షులు ఎ రామకృష్ణంరాజు, ప్రధానకార్యదర్శి ఎ ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీమతి ఎ లెనోర, యన్ వి యస్ యస్ పిహెచ్ కృష్ణమూర్తి, కార్య దర్శులు కె సత్యనారాయణ, పి కృష్ణమూర్తి.

అయినవిల్లి మండలశాఖ : అధ్యక్షులు జి భాస్కరరావు, ప్రధానకార్యదర్శి కడలి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పిహెచ్ వెర్రియ్య, యస్ దావీదు, కార్యదర్శులు పి రెడ్డి, వి విశ్వాసరావు.

కొల్లూరు మండలశాఖ : అధ్యక్షులు యస్ యస్ బోస్, ప్రధానకార్యదర్శి కె నారాయణమూర్తి, ఉపాధ్యక్షులు డి భరత్ రామ, కె సురేష్‌బాబు, కార్యదర్శులు పిహెచ్ జాన్ శామ్యూల్, కె సుబ్బారావు.

మలికిపురం మండలశాఖ : అధ్యక్షులు ఎ సత్యనారాయణ రాజు, ప్రధానకార్యదర్శి కె. సింహాచలం, ఉపాధ్యక్షులు జె బాజీ రావు, పిహెచ్ బుచ్చియ్య, కార్యదర్శులు బి సూర్యనారాయణ మూర్తి, పి వి జి కృష్ణమాచార్యులు.

చేర్యాల మండలశాఖ : అధ్యక్షులు పి. వరసయ్య, ప్రధాన కార్యదర్శి బి బాబుల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బి మధుసూదనరెడ్డి, కార్య దర్శి డి వీరబ్రహ్మచారి.

ఆత్రిలి మండలశాఖ : అధ్యక్షులు యస్ వెంకటనారాయణ ప్రధాన కార్యదర్శి జి వరసింహమూర్తి, ఉపాధ్యక్షులు పి హెచ్ వి రామరాజు, యస్ సత్యనారాయణ మూర్తి, కార్యదర్శులు కడలి వెంకటేశ్వరరావు, యు వి వి యస్. ప్రసాద్.

ఓజిలి మండల శాఖ : అధ్యక్షులు పి హెచ్ దశరథయ్య ప్రధాన కార్యదర్శి ఎ శ్రీనివాసయ్య, ఉపాధ్యక్షులు జె జె సంపత్ కుమార్. జి రాజేంద్రప్రసాద్, కార్యదర్శులు కె బి కృపానందం, వై చంచయ్య.

రాజోలు మండలశాఖ : అధ్యక్షులు యం యస్ రంగా చార్యులు ప్రధాన కార్యదర్శి కడలి రఘునాధరావు ఉపాధ్యక్షులు బి నరసింహస్వామి, కె సుబ్రహ్మణ్యం కార్యదర్శులు జి సత్య నారాయణ, బి. చిట్టిబాబు.

తాళ్ళూరు మండలశాఖ : అధ్యక్షులు యస్ అంజిరెడ్డి ప్రధాన కార్యదర్శి పి హెచ్ పి వి సుబ్బారెడ్డి ఉపాధ్యక్షులు డి వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శి యు. గోపాలరావు.

శంఖవరం మండలశాఖ : అధ్యక్షులు టి నాగరాజు ప్రధాన కార్యదర్శి ఎ సూర్యారావు, ఉపాధ్యక్షులు కె వి నారాయణరావు, యం సూర్యనారాయణ మూర్తి కార్యదర్శులు వి. కొండలస్వామి ఆర్ త్రిమూర్తులు.

చేకులమల్లి మండలశాఖ : అధ్యక్షులు యస్ కె బొందు ప్రధాన కార్యదర్శి కె సుధాకరరావు, ఉపాధ్యక్షులు యస్ కె మహ బూబ్ హుస్సేన్, కార్యదర్శి జి డి కె వి ప్రసాదరావు.

ఏజన్సీ గంగవరం మండలశాఖ : అధ్యక్షులు : కె అప్పల స్వామి, ప్రధాన కార్యదర్శి బి నవ్యాసిరావు ఉపాధ్యక్షులు జె గవ రాజు, యం వి రంగాచార్యులు కార్యదర్శులు యం యవ్ వి విజయకుమార్, టి వెంకటరావు.

నాగాయలంక మండలశాఖ : అధ్యక్షులు డి కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి డి యస్ యస్ భట్టార్ ఉపాధ్యక్షులు పి శాయి బాబు, కె ఆర్ కృష్ణప్రసాద్, యం కిషోర్, యస్ బి బి వి ప్రసాద్ ఎ సుధాకరరావు కార్యదర్శులు పి వి నాగేశ్వరరావు, యం ముక్తే శ్వరరావు బి వి కె సత్యప్రసాద్, బి జయపాల్.

ఉంగుటూరు మండలశాఖ : అధ్యక్షులు వల్లభనేని రమేష్ చంద్, ప్రధానకార్యదర్శి దేవరపల్లి జగన్మోహనరావు,ఉపాధ్యక్షులు యన్ నాగేశ్వరరావు, పి రత్నరాజు, కార్యదర్శులు ఇవగంటి గురుమూర్తి, డి. భరద్వాజ.

గన్నవరం మండలశాఖ : అధ్యక్షులు యస్ మస్తాన్, ప్రధానకార్యదర్శి బి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు కె జనార్దన రావు, పి మోషె కార్యదర్శులు వి వెంకటరత్నం, జి బాలస్వామి.

అవనిగడ్డ మండలశాఖ : అధ్యక్షులు, ఎ వై దాస్ ప్రధాన కార్యదర్శి బి శివనాగేశ్వరరావు ఉపాధ్యక్షులు యస్ సాంబశివ రావు, ఎ నాగయ్య, యల్ సముద్రాలు, జె జోసెఫ్, కార్యదర్శులు బి ప్రభాకరరావు, పి హెగ్ రాజగోపాలరావు, పి హెచ్ తాండవ కృష్ణ, కె రాజారావు.

రంపచోడవరం మండలశాఖ : అధ్యక్షులు కె టాలుదొర ప్రధానకార్యదర్శి పి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు టి వెంక టేశ్వరదొర, జి కుమారస్వామి, కార్యదర్శులు కె యస్ టి పి ప్రసాద్, జి బాబూరావు.

యడ్లపాడు మండలశాఖ : అధ్యక్షులు ఎ మోహన్‌రావు, ప్రధానకార్యదర్శి పి పూర్ణారావు ఉపాధ్యక్షులు కె బూర్దురెడ్డి, షేక్ బుడాన్ కార్యదర్శులు జె వెంకటరెడ్డి, యన్ రాయప్ప.

కోనరావుపేట మండలశాఖ : అధ్యక్షులు కె రాజిరెడ్డి, ప్రధానకార్యదర్శి టి వెంకట్రావు, ఉపాధ్యక్షులు కె వెంగళాచారి కార్యదర్శి జి. భగవాన్‌రెడ్డి.

బెజ్జంకి మండలశాఖ : అధ్యక్షులు యం మల్లయ్య ప్రధాన కార్యదర్శి ఇ బాలమల్లయ్య, ఉపాధ్యక్షుడు ఆర్ తిరుపతి, కార్య దర్శి యన్ రాంరెడ్డి.

(పంచాయితీరాజ్ ఉపాధ్యాయులు స్వంత మండలంలో పని చేయవచ్చు)

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

ESTABLISHMENT— Transfer of Teachers Working in Schools under Mandala praja parishads, and Zilla praja parishads in their native mandals-Instructions - Issued.

PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (MANDALS-I) DEPARTMENT

G. O. Ms. No. 325. Dated : 3rd May, 1990

Read the following :-

1. G.O. Ms. No. 262, PR & RD (Mandals-I) Dept., Dt. 21-4-1987.
2. G.O. Ms. No. 370, PR & RD (Mandals-I) Dept, Dt. 18-6-1987.
3. G.O. Ms. No. 717, PR & RD (Ma dals-I) Dept., Dt. 15-12-1987.
4. G.O. Ms. No. 273, PR & RD (Mardals-I) Dept., Dt. 29-4-1989.
5. Representation received from Panchayati Raj Teachers Union.
6. Representation received from Andhra Pradesh Teachers Federation.

ORDER :

In the G.O. first read above, the rules governing the transfers of Teachers working in Mandal Praja Parishads and Zilla Praja Parishads Schools were issued. In the G.Os second and third read above, orders were issued to the effect that all the categories of teachers should be posted outside their native revenue divisions except the physically handicapped teachers and families of personnel serving as non-commissioned officers in the defence forces. In the G.O. fourth read above orders were issued to the effect that the teachers should be posted outside their native mandals instead of their native revenue divisions.

In G.O. Ms. No. 116, Dt. 21-2-1990 the General Administration (Ser.A) Department, have issued orders permitting the N.G.O's to work in their native mandals and on the same lines Panchayati Raj Teachers Union and others made representations to Government to allow the teachers to work in their native mandals,

The Government after careful consideration decides that the teachers be permitted to be posted in their native mandals.

Accordingly, the following notification shall be published in the Extraordinary issue of Andhra Pradesh Gazette dated 7th May, 1990.

NOTIFICATION

In exercise of the powers conferred by the proviso to article 309 of the Constitution of India read with sub-sections (2) and (4) of section 30 and sub-sections (2) and (4) of section 60 of the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Pranalika and Abhivrudhi Sameeksha Mandals Act, 1986 (Act 31 of 1986), the Governor of Andhra Pradesh hereby makes the following amendments to the Andhra Pradesh Mandala Praja Parishads and Zilla Praja Parishads Teachers (Regulation of Transfers) Rules 1987 issued in G. O. Ms. No. 262, Panchayati Raj and Rural Development Department, dated the 21st April, 1987 and published in the Rules Supplement to part-vii Extraordinary of the Andhra Pradesh Gazette dated the 27th April, 1987 and as amended in G. O. Ms. No. 370, Panchayati Raj and Rural Development (Mandals-I) Department dated the 18th June, 1987 and G. O. Ms. No. 717, Panchayati Raj and Rural Development(Mandals-I) Department dt 15-12-1987.

AMENDMENT 6

In the Said rules, ——

(1) in rule 8, ——
   (i) sub-rules (b), (d) and (j) shall be omitted;
   (ii) in sub-rule (1), the words "at a place outside the revenue division in which their native place is situated" shall be omitted.

(2) rule 9 shall be omitted.

(By order and in the name of the Governor of Andhra Pradesh)

T. GOPAL RAO,
Secretary to Government of Andhra Pradesh.

(పాఠశాలలు వేసవి సెలవుల తర్వాత 25-6-90న తెరవాలి)

GOVERNMENT OF ANDHRA PRADESH

A B S T R A C T

School and Colleges - Opening of Educational Institutions - orders - Issued.

EDUCATION (SSE) DEPARTMENT

G.O. Rt. No. 913. Dated: 6-6-1990

O R D E R:

In modification of the orders issued earlier on the above subject, Government hereby order:

1) that all Schools in the State (including Residential schools) shall be reopened on 25-6-1990 instead of on 12-6-1990; and
2) that the re-opening of Degree Colleges shall be from 25-6-1990 or on a later date depending upon the time schedule drawn up by the respective Universities as several educational institutions have been severely damaged due to recent cyclone and require major repairs.

2. The Director of school Education/ Commissioner, College Education is dierected to give wide Publicity to the above orders through A.I.R. and T.V.

(by order and in the Name of the Governor of Andhra Pradesh)

R. V. VAIDYANATHA AYYAR,
Secretary to Government.

(జాయింట్ స్టాఫ్ కౌన్సిలులోగల సంఘాలకు రొటేషన్ పద్ధతిపై 21 స్పెషల్ సి యల్స్ వర్తింపు ప్రస్తుతం యస్ టి యు కే గలవు)

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

LEAVE — Specail Casual Leave of 21 days in a year to certain Principal office bearers of recognised service Associations represented on the Andhra Predesh Civil Services Joint Staff Council (State Level Joint Staff Council) - Orders - Issued.

GENERAL ADMINISTRATION (SER. WEL) DEPARTMENT

G.O. MS. NO. 341 Dated : 7-5-1990.

Read the following-

1. G. O. Ms. No. 375, G.A. (Poll. B) Department, dated 28-3-1963.
2. G. O. Ms. No. 555, G.A. (Poll. B) Deptt., dated 6-8-1979.
3. G. O. Ms. No. 569, G.A. (Ser. Wel) Deptt., dated 15-10-1988.
4. G. O. Ms. No. 617. G.A. (Ser. Wel) Deptt., dated 3-11-1989.
5. G. O. Ms. No. 55, G.A. (Ser. Wel) Deptt., dated 31-1-1990.
6. From the General–Secretary, A.P. Forest Range Officers Association, dated 20-12-1989.

ORDER:

G.Os., 1st and 2nd read above, Special Casual Leave for 21 days in a calender year to the Principal Office bearers of the Associations mentioned below representing the Andhra Pradesh Civil Service Joint Staff Council were issued :

1.	A.P.N.G.Os., Association	: 1) President 2) Associate President.
2.	All A.P.Class-IV Employees Central Association.	: 1) Working President. 2) General-Secretary.
3.	The State Teachers Union, A.P	: 1) Presidet. 2) General-secretary.
4.	Hyderabad Non-Gazetted Officers' Central Union.	: 1) President.
5.	A.P.Sectt., Assn.	: 1) Secretary.

